
TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
శుక్రవారం జూలై 19,2024

## ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం..






సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం జూలై 19,2024 పేజీలు :8 వెల :రూ 6/-

# రుణమాఫీ... పెద్ద ఉద్దీపన




**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**
పంట రుణాల మాఫీ పథకంలో తొలి విడతగా రూ.లక్షలోపు మాఫీకి రాష్ట్ర ప్రభుత్వం 11,50,193 మంది రైతుల ఖాతాలకు రూ.6,098.93 కోట్లు విడుదల చేసింది. తొలి విడతలో 10,84,050 కుటుంబాలకు లబ్ధి చేకూరినట్లు వెల్లడించింది. నల్గొండ జిల్లాలో అత్యధికంగా రూ.454.49 కోట్లు మాఫీ అయ్యాయి. జిల్లాలోని 78,463 కుటుంబాలకు చెందిన 83,124 మంది రైతులకు రూ.లక్షలోపు రుణం మాఫీ అయింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అతి తక్కువగా 2,667 కుటుంబాలకు చెందిన 2,781 మంది రైతులకు రూ.12.53 కోట్లు మాఫీ అయింది. నియోజకవర్గాల వారీగా చూస్తే అందోలులో అత్యధికంగా 19,186 కుటుంబాలకు చెందిన 20,216 మంది రైతులకు రూ.107.83 కోట్లు జమ అయ్యాయి. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఒకే ఒక్క రైతుకు రూ.50,370 మాఫీ అయ్యాయి. కుత్బుల్లాపూర్‌లో వివరాలు 2 పేజీలో



# మాట ఇచ్చాం.. మాఫీ చేశాం

## రూ. లక్ష రుణమాఫీ తొలి విడత



-సోనియా, రాహుల్ ఇచ్చిన హామీని నెరవేర్చాం
-ఆగస్టు 15లోగా రూ.2 లక్షల ప్రక్రియ పూర్తిచేస్తాం
-పాస్‌బుక్కే ప్రాతిపదిక
-నెలాఖరున వరంగల్‌లో రాహుల్ గాంధీకి కృతజ్ఞత సభ
-రైతు రుణమాఫీ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**
'2022 మే 6న వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారు. రూ.2 లక్షల రుణమాఫీకి హామీ ఇచ్చారు. 2023 సెప్టెంబరు 17న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఆరు గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఇచ్చిన హామీ ప్రకారం.. మంత్రివర్గ సహచరులు, అధికారుల సహకారంతో రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నాం. కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని రుణమాఫీ అమలుతో మరోసారి రుజువైంది. తొలివిడతగా సున్నా నుంచి రూ.లక్ష వరకు ఉన్న రుణాలకు రూ.6,098 కోట్లు విడుదలచేశాం. రెండో విడతగా సున్నా నుంచి రూ.1.50 లక్షల వరకు ఉన్న రైతులకు, మూడో విడతగా సున్నా నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తాం. ఆగస్టు 15లోగా రూ.31 వేల కోట్లు రైతుల రుణఖాతాల్లో వేసి.. వారిని రుణ విముక్తులను చేస్తాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించిన కార్యక్రమాన్ని రాష్ట్ర సచివాలయంలో గురువారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకుపచ్చ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 577 రైతు వేదికల్లో హాజరైన అన్నదాతలు, ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. వివరాలు 2 పేజీలో

## 23 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**
అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 23న 11 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లోనే ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. 24న శాసనమండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. ఈ మేరకు గవర్నర్ రాధాకృష్ణన్ నోటిఫికేషన్ జారీ చేశారు. గత డిసెంబరులో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా కేంద్రం ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టడంతో.. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌నే ప్రవేశపెట్టింది. ఈ నెల 23న కేంద్రం పార్లమెంటులో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా 25న పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చిన గ్యారంటీల అమలుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు, రుణమాఫీ, జాబ్ క్యాలెండర్ తదితర అంశాలపై అధికార, విపక్షాల మధ్య పలు అంశాలపై తీవ్రస్థాయిలో చర్చ జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. పలువురు ఎమ్మెల్యేలు భారాసను వీడి కాంగ్రెస్‌లో చేరిన నేపథ్యంలో ఈ అంశంపై గులాబీ పార్టీ చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. సమావేశాలు 10 రోజులపాటు జరిగే వీలుంది.

# ఆడబ్బు......మళ్ళించొద్దు

ఇతర అప్పులకు జమ చేయొద్దు
రైతులను రుణ విముక్తుల్ని చేయాలి
ఎస్ఎల్‌బీసీ ప్రత్యేక సమావేశంలో
ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
ఎంతో శ్రమించి రుణమాఫీ: మంత్రి తుమ్మల



**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**
పంట రుణాల రద్దుకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే రైతు రుణమాఫీ నిధులను వాటికే వినియోగించాలని, ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లో జమ చేయవద్దని, రైతులను ఇబ్బంది పెట్టొద్దని, వారిని రుణ విముక్తుల్ని చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. 11.50 లక్షల మంది రైతుల రుణఖాతాల్లో రూ.6000 కోట్ల పైబడి నిధులు గురువారం జమ చేసినట్లు చెప్పారు. ఆగస్టు నెల దాటకముందే రూ.31 వేల కోట్లు రైతు రుణమాఫీ కింద విడుదల చేస్తామని పేర్కొన్నారు ఈ నెలలోనే రెండోదఫా రూ.లక్షన్నర వరకు బకాయి ఉన్న రైతుల రుణాలకు నిధులు విడుదల చేస్తామని, ఆ తర్వాత రూ.2 లక్షల వరకు రుణమాఫీ నిధులను ఇస్తామని చెప్పారు. అంతకన్నా ఎక్కువ అప్పు ఉన్న రైతులతో బ్యాంకర్లు మాట్లాడి మిగిలిన మొత్తాన్ని రికవరీ చేసుకోవాలని, ప్రభుత్వం ఇచ్చే నిధులతో ఏ రైతూ బకాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతు రుణమాఫీ కింద వచ్చిన నిధులను బ్యాంకర్లు జమ చేసుకొని భవిష్యత్తు అవసరాల కోసం కొత్తగా రుణాలివ్వాలన్నారు. గురువారం ప్రజాభవన్‌లో రైతు రుణమాఫీపై జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ(ఎస్ఎల్‌బీసీ) ప్రత్యేక సమావేశంలో భట్టి విక్రమార్కతో పాటు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడారు. "రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే చరిత్రాత్మక నిర్ణయం. ఒకేసారి రూ.31 వేల కోట్లతో రూ.2 లక్షల రుణమాఫీ పథకం ఏ రాష్ట్రంలోనూ వివరాలు 2 పేజీలో

## పెద్దవాగు ప్రాజెక్టుకు భారీ గండి



**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**
గురువారం సాయంత్రం 4 గంటల సమయంలో భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటమండలం గుమ్మడివల్లిలోని పెద్దవాగు ప్రాజెక్టు కట్టపై నుంచి ప్రవహిస్తున్న వరదఅశ్వారావుపేట, అశ్వారావుపేట గ్రామీణం, కుక్కునూరు, వేలేరుపాడు, న్యూస్‌టుడే: భారీ వర్షాలకు వరద పోటెత్తడంతో భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల ఉమ్మడి ప్రాజెక్టు పెద్ద వాగుకు 250 మీటర్ల పొడవున గండిపడింది. ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 18.6 అడుగులు దాటడం, మూడు క్రస్ట్‌గేట్లలో ఒకటి పనిచేయకపోవడంతో గురువారం రాత్రి 7.45 గంటల సమయంలో కట్ట తెగింది. దిగువన అశ్వారావుపేట వివరాలు 2 పేజీలో

## కుక్కల దాడులను ఎలా నియంత్రిస్తారో చెప్పండి?



**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**
మనుషులపై వీధి కుక్కల దాడులను ఎలా నియంత్రిస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని, జీహెచ్ఎంసీని హైకోర్టు ఆదేశించింది. కమిటీలు వేయడం వంటి చర్యలు ఏం చేపట్టారన్నది ముఖ్యంకాదని.. దాడుల నివారణ జరగాలని, అదెలా చేస్తారో చెప్పాలని నిలదీసింది. కుక్కలకు స్టెరిలైజేషన్ చేసినంత మాత్రాన దాడులు ఆగవని వ్యాఖ్యానించింది. మంగళవారం కూడా ఓ చిన్నారి కుక్కల బారినపడ్డారంది. నిపుణులతో చర్చించి పరిష్కార మార్గాలతో ం మంగళవారం కూడా ఓ చిన్నారి కుక్కల బారినపడ్డారంది. నిపుణులతో చర్చించి పరిష్కార మార్గాలతో~వాలని ప్రభుత్వానికి సూచించింది. తగిన చర్యలు తీసుకోని పక్షంలో ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించింది.







# మాట ఇచ్చాం.. మాఫీ చేశాం

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత తెలంగాణ బ్యూరో

“2022 మే 6న వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారు. రూ.2 లక్షల రుణమాఫీకి హామీ ఇచ్చారు. 2023 సెప్టెంబరు 17న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఆరు గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఇచ్చిన హామీ ప్రకారం.. మంత్రివర్గ సహచరులు, అధికారుల సహకారంతో రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నాం. కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని రుణమాఫీ అమలుతో మరోసారి రుజువైంది. తొలివిడతగా సున్నా నుంచి రూ.లక్ష వరకు ఉన్న రుణాలకు రూ.6,098 కోట్లు విడుదలచేశాం. రెండో విడతగా సున్నా నుంచి రూ.1.50 లక్షల వరకు ఉన్న రైతులకు, మూడో విడతగా సున్నా నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తాం. ఆగస్టు 15లోగా రూ.31 వేల కోట్లు రైతుల రుణఖాతాల్లో వేసి.. వారిని రుణ విముక్తులను చేస్తాం” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించిన కార్యక్రమాన్ని రాష్ట్ర సచివాలయంలో గురువారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకుపచ్చ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 577 రైతు వేదికల్లో హాజరైన అన్నదాతలు, ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.

**పదేళ్లలో దఫదఫాలుగా చేసింది రూ.21 వేల కోట్లే**


“మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ రుణమాఫీ విషయంలో రెండుసార్లు మాటతప్పారు. రూ.లక్ష రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి తొలిసారి అధికారంలోకి వచ్చిన ఆయన.. మొత్తం రూ.16 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పారు. అయిదేళ్లలో దఫదఫాలుగా రూ.12 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారు. ప్రతి రైతుకు రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రెండోసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్.. రూ.12 వేల కోట్లలో దఫాదఫాలుగా కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారు. మొత్తంగా పదేళ్లలో రూ.21 వేల కోట్లకు మించి మాఫీ చేయలేదు. గత ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీలు మిగిలిపోయి.. రైతుల అప్పులు తీరలేదు. అన్నదాతలు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉన్నా.. ప్రజలకిచ్చిన మాటను కేసీఆర్ నెరవేర్చలేదు. మేము ఇచ్చిన మాట ప్రకారం.. ఒకే దఫా రూ.2 లక్షల మేర రుణాలను మాఫీ చేస్తున్నాం. మా ప్రభుత్వం డిసెంబరు ఏడో తేదీనే ప్రమాణస్వీకారం చేసినా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిన డిసెంబరు 9వ తేదీని పరిగణనలోకి తీసుకొని రుణమాఫీ చేస్తున్నాం. డిసెంబరు 9న మరో పండగ ఉంది. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టినరోజు అది. అందుకే 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9 వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నాం.

**వారి మాటలను నమ్మొద్దు**

రుణమాఫీకి రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకుంటారన్న అపోహను కొందరు సృష్టిస్తున్నారు. రేషన్‌కార్డు కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే. రుణమాఫీకి రేషన్‌కార్డు ప్రాతిపదిక కాదు. పాస్‌బుక్కు ప్రాతిపదికనే అమలవుతుంది. భూమి ఉండి, ఆ భూమికి పాస్‌బుక్ ఉండి, దానిపై రుణం తీసుకుంటే.. మాఫీ చేస్తాం. ఈ విషయంలో కొందరు తప్పుదోవ పట్టించేలా చెప్పే మాటలను నమ్మొద్దు. దీనిపై రైతులకు అధికారులు అవగాహన కల్పించాలి. చదువుకోని, సాంకేతిక నైపుణ్యం లేని రైతులెవరికైనా సమస్యలు తలెత్తితే.. బ్యాంకు అధికారులను సంప్రదించాలి. రుణమాఫీకి సహకరిస్తున్న బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు. రైతు ఖాతాల్లోకి మాఫీ సొమ్ము చేరేలా వ్యవసాయ శాఖ అధికారులు చూడాలి.

**సవాల్ విసిరినవారు గుర్తుపెట్టుకోవాలి**

తెలంగాణ ఏర్పడినప్పుడు ఏడాదికి రూ.6,500 కోట్ల వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి



ఉండేది. గత ప్రభుత్వం చేసిన రూ.ఏడు లక్షల కోట్ల అప్పులతో ఇప్పుడు నెలకే రూ.7 వేల కోట్ల చొప్పున వడ్డీలు చెల్లించాల్సి వస్తోంది. ఆర్థిక ఇబ్బందులున్నా ఏడు నెలల కాలంలోనే రూ.29 వేల కోట్ల విలువైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ఇప్పుడు రుణమాఫీ చేశాం. రుణమాఫీ చేయలేమంటూ మాకు సవాల్ విసిరినవారిని రాజీనామా చేయాలంటూ మేము అడగం. కానీ, గాంధీ కుటుంబం మాట ఇస్తే తప్పదనే విషయాన్ని.. సవాళ్లు విసిరినవారు గుర్తుపెట్టుకోవాలి” అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు: భట్టి**

కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మాట్లాడుతూ.. “భారతదేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు ఇది. ఏ రాష్ట్రంలోనూ ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర ఇప్పటివరకూ లేదు. పదేళ్ల కిందట ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను రూ.7 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చి.. మాకు అప్పజెప్పారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో మాట ఇచ్చాం. దాని ప్రకారం ఒకే విడతలో రూ.31 వేల కోట్లు మాఫీ చేస్తున్నాం. 40 లక్షల రైతుల ఖాతాల తరపున రాష్ట్ర ప్రభుత్వమే రుణాలు చెల్లిస్తోంది” అని తెలిపారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. “రైతు లోకానికి ఇది ఒక పెద్ద పండగ. క్లిష్ట పరిస్థితుల్లోనూ ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. అందుకు తగ్గట్టుగానే ఈరోజు దేశానికి తెలంగాణ మోడల్‌గా ఉండేలా కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతం సృష్టిస్తోంది. ఇందుకు రాష్ట్ర రైతాంగం తరపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు” అని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**11 మందికి రుణమాఫీ చెక్కుల అందజేత**

రూ.లక్ష రుణమాఫీ అయిన 11 మంది రైతులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయంలో చెక్కులు అందజేశారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలానికి చెందిన మలిపెద్ది చెన్నమ్మ(తొమ్మిదిరేకుల గ్రామం), జర్పుల శంకర్(చౌలపల్లి), కందుకూరు మండలానికి చెందిన చింతకింది భిక్షపతి(లేమూరు), బండి జగదాంబ(గూడూరు), ఎర్ర అండాలు(ముచ్చెర్ల), క్యాతరమోని మల్లయ్య(పెద్ద ఎల్కచర్ల-జిల్లెడ్ చౌదరిగూడ మండలం), గొడుగు చెన్నయ్య(అగిర్యాల-కొందుర్గ్ మండలం), మారమోని యాదమ్మ(తుమ్మలూరు-మహేశ్వరం మండలం), అరకోటం శారద(ముక్తమదారం-కడ్తాల్ మండలం), విట్యాల అండాలు(కృష్ణనగర్-ఫరూఖ్‌నగర్ మండలం), మల్లిగారి మాణిక్యరెడ్డి(గోపులారం-శంకర్‌పల్లి మండలం) సీఎం చేతులమీదుగా చెక్కులు అందుకున్నారు.`రూ.2 లక్షల రైతు రుణమాఫీతో తెలంగాణ ప్రభుత్వం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా, నమూనాగా నిలుస్తుంది. గతంలో జడ్పీటీసీ సభ్యుడిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశా. 16 ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఈ రోజు మరపురానిది.

# ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం.. పట్టాలు తప్పిన పలు బోగీలు

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత తెలంగాణ బ్యూరో



ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో చండీగఢ్-డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ రైలు (%జష్టుఅ౹అస్త్రుతీష్ట్ర-ణఱఎతీబస్త్రుతీష్ట్ర వఞజూతీవం ు౹తీుఱఅ%) పట్టాలు తప్పింది. గురువారం మధ్యాహ్నం 2.35 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు మృతిచెందగా.. దాదాపు 20 మందికి పైగా గాయపడినట్లు యూపీ ఉపముఖ్యమంత్రి బ్రజేశ్ పాథక్ తెలిపారు. ఈ రైలు బుధవారం రాత్రి చండీగఢ్ స్టేషన్ నుంచి అస్సాంలోని డిబ్రూగఢ్‌కు బయల్దేరింది. గురువారం మధ్యాహ్నం యూపీ (%ఖ్షుతీ ౹ాతీు౹వంష్ట్ర%)లోని ఝులాహి రైల్వే స్టేషన్‌కు కొన్ని కిలోమీటర్ల దూరంలో ప్రమాదానికి గురైంది. నాలుగు ఏసీ బోగీలు సహా 12 బోగీలు పట్టాలు (%ుతీుఱఅ ణవతీుఅశ్రీం%) తప్పాయి. ఒక పక్కకు ఒరిగిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.సమాచారమందుకున్న స్థానిక పోలీసులు, అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 15 అంబులెన్స్‌లు, మెడికల్ బృందాన్ని సిద్ధంగా ఉంచారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.పమాదం గురించి తెలియగానే యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంబంధిత యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అటు అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ కూడా దీనిపై స్పందించారు. పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదం కారణంగా ఈ మార్గంలో ఇతర రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కనీసం 13 రైళ్లను దారి మళ్లించినట్లు రైల్వే శాఖ అధికారులు వెల్లడించారు. కొన్ని రైళ్లను రద్దు చేశారు.

# రైతన్నకు రుణ విముక్తి

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత తెలంగాణ బ్యూరో

10,84,050 కుటుంబాలకు చెందిన 11,50,193 మంది కర్షకులకు లబ్ధి

ఈనాడు, హైదరాబాద్: పంట రుణాల మాఫీ పథకంలో తొలి విడతగా రూ.లక్షలోపు మాఫీకి రాష్ట్ర ప్రభుత్వం 11,50,193 మంది రైతుల ఖాతాలకు రూ.6,098.93 కోట్లు విడుదల చేసింది. తొలి విడతలో 10,84,050 కుటుంబాలకు లబ్ధి చేకూరినట్లు వెల్లడించింది. నల్గొండ జిల్లాలో అత్యధికంగా రూ.454.49 కోట్లు మాఫీ అయ్యాయి. జిల్లాలోని 78,463 కుటుంబాలకు చెందిన 83,124 మంది రైతులకు రూ.లక్షలోపు రుణం మాఫీ అయింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అతి తక్కువగా 2,667 కుటుంబాలకు చెందిన 2,781 మంది రైతులకు రూ.12.53 కోట్లు మాఫీ అయింది. నియోజకవర్గాల వారీగా చూస్తే అందోలులో అత్యధికంగా 19,186 కుటుంబాలకు చెందిన 20,216 మంది రైతులకు రూ.107.83 కోట్లు జమ అయ్యాయి. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఒకే ఒక్క రైతుకు రూ.50,370 మాఫీ అయ్యాయి. కుత్బుల్లాపూర్‌లో 44 మందికి రూ.17 లక్షలు, వరంగల్ తూర్పులో 102 మందికి రూ.38 లక్షలు, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 112 మందికి రూ.42 లక్షలు మాఫీ అయ్యాయి. రాష్ట్రంలోని 32 బ్యాంకులకు చెందిన 4,276 శాఖలు, 9 డీసీసీబీలు, 61 సీడెడ్ సొసైటీల పరిధిలో రుణమాఫీ వర్తింపజేశారు.

**జిల్లాలు, నియోజకవర్గాల వారీగా..**

జిల్లాలు, నియోజకవర్గాల వారీగా రైతు కుటుంబాల లబ్ధిదారులు, నిధులు జమ అయిన మొత్తాల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. రుణమాఫీలో నల్గొండ, సిద్దిపేట, సూర్యాపేట, సంగారెడ్డి, నాగర్‌కర్నూల్, ఖమ్మం, వికారాబాద్, రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలు మొదటి 12 స్థానాల్లో నిలిచాయి. నియోజకవర్గాల వారీగా చూస్తే అందోలు, హుస్నాబాద్, కల్వకుర్తి, దుబ్బాక, కొడంగల్, మునుగోడు, దేవరకొండ, తుంగతుర్తి, నారాయణఖేడ్, ధర్మపురి మొదటి 10 స్థానాల్లో ఉన్నాయి.

# ఆడబ్బు.....మళ్ళించొద్దు

: మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత తెలంగాణ బ్యూరో

పంట రుణాల రద్దుకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే రైతు రుణమాఫీ నిధులను వాటికే వినియోగించాలని, ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లో జమ చేయవద్దని, రైతులను ఇబ్బంది పెట్టొద్దని, వారిని రుణ విముక్తుల్ని చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. 11.50 లక్షల మంది రైతుల రుణఖాతాల్లో రూ.6000 కోట్ల పైబడి నిధులు గురువారం జమ చేసినట్లు చెప్పారు. ఆగస్టు నెల దాటకముందే రూ.31 వేల కోట్లు రైతు రుణమాఫీ కింద విడుదల చేస్తామని పేర్కొన్నారు ఈ నెలలోనే రెండోదఫా రూ.లక్షన్నర వరకు బకాయి ఉన్న రైతుల రుణాలకు నిధులు విడుదల చేస్తామని, ఆ తర్వాత రూ.2 లక్షల వరకు రుణమాఫీ నిధులను ఇస్తామని చెప్పారు. అంతకన్నా ఎక్కువ అప్పు ఉన్న రైతులతో బ్యాంకర్లు మాట్లాడి మిగిలిన మొత్తాన్ని రికవరీ చేసుకోవాలని, ప్రభుత్వం ఇచ్చే నిధులతో ఏ రైతూ బకాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతు రుణమాఫీ కింద వచ్చిన నిధులను బ్యాంకర్లు జమ చేసుకొని భవిష్యత్తు అవసరాల కోసం కొత్తగా రుణాలివ్వాలన్నారు. గురువారం ప్రజాభవన్‌లో రైతు రుణమాఫీపై జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ(ఎస్ఎల్‌బీసీ) ప్రత్యేక సమావేశంలో భట్టి విక్రమార్కతో పాటు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడారు. “రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే చరిత్రాత్మక నిర్ణయం. ఒకేసారి రూ.31 వేల కోట్లతో రూ.2 లక్షల రుణమాఫీ పథకం ఏ రాష్ట్రంలోనూ చేపట్టలేదు. పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి, సీఎల్పీనేతగా నేను రైతు రుణమాఫీ గ్యారంటీ కార్డుపై సంతకం చేసి ప్రచారంలోకి వెళ్లాం. ఇచ్చిన మాట మేరకు రైతు రుణమాఫీని అమలు చేసి చూపిస్తున్నాం.. 40 లక్షల బ్యాంకు ఖాతాలలో రూ.31 వేల కోట్లు ఈ పథకం కింద జమ చేస్తున్నాం. దేశ బ్యాంకింగ్ రంగంలో ఇంత పెద్దమొత్తం ఒకేసారి రికవరీ కావడం ఒక చరిత్ర. కార్పొరేట్ బ్యాంకింగ్ రంగంలోనూ ఇంతలా ఒకేసారి జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం.. బ్యాంకింగ్ వ్యవస్థకు పెద్ద ప్రోత్సాహం. రైతుల మాదిరే బ్యాంకర్లు కూడా పండుగ చేసుకోవాలి. దీన్ని విస్తృతంగా ప్రచారం చేయాలి” అని ఉపముఖ్యమంత్రి సూచించారు.

**బ్యాంకులు భాగస్వాములు కావాలి**

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి, తాను, ఆర్థికశాఖ అధికారులు ఎంతో శ్రమించి రుణ మాఫీ అమలులోకి తెచ్చామన్నారు. ఆగస్టుకల్లా మొత్తం రూ.2 లక్షల వరకు పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. “వచ్చే నెల రోజులు బ్యాంకుల్లో రద్దీని తట్టుకొనే విధంగా ఏర్పాట్లు చేయాలి. రుణాల రెన్యువల్, నగదు చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్లు ఉండాలి. బ్యాంక్ శాఖలకు వచ్చే అధికారులకు, రైతులకు పూర్తి సమాచారం అందించాలి. బ్యాంకుల వద్ద తొక్కిసలాట జరగకుండా గ్రామాల వారీగా తేదీలు ప్రకటించి రుణమాఫీ సజావుగా అమలు చేయాలి. రైతు రుణాన్ని రెన్యువల్ చేసుకున్నట్లయితే వారికి నగదు రూపంలో ఖాతాలకు జమ చేసిన మొత్తాన్ని చెల్లించాలి. బకాయి ఉంటే మేం విడుదల చేసిన మొత్తాన్ని రుణం కింద జమ చేసుకొని, కొత్త రుణాన్ని వెంటనే మంజూరు చేయాలి. వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు విడుదల చేసే మొత్తాన్ని డీసీసీబీలు ఒకటి లేదా రెండు రోజుల్లో సంబంధిత రైతుల ఖాతాలకు జమ చేయాలి. ఏ బ్యాంక్ అయినా తమ ఉత్తర్వులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి రైతులను ఇబ్బంది పెడితే ప్రభుత్వం ఉపేక్షించదు. ఈము పక్షుల మీద పెట్టుబడి పెట్టి నష్టపోయిన రైతులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ వర్తింపజేయాలి. ఆయిల్‌పామ్ సాగును చేపట్టే రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేయాలి” అని తుమ్మల పేర్కొన్నారు. సమావేశంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్‌రావు, ఎస్ఎల్‌బీసీ, బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## రెండు లక్షల రుణమాఫీ అమలు చేసినందుకు కొమురవెల్లిలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు



అక్షర విజేత, కొమురవెల్లి:
కొమురవెల్లి మండల కేంద్రంలో జనగాం డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రోజున యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన, గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు పర్యవేక్షణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీని అమలు చేసినందుకు గాను రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రానికి పాలాభిషేకం చేసి, బాణసంచా కాల్చి, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, అన్ని గ్రామల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గోనడం జరిగింది.

## దళిత కాలనీలో 25 కేవీ ట్రాన్స్ఫారం ఏర్పాటు



అక్షర విజేత మరిపెడ:-
మరిపెడ మున్సిపల్ కేంద్రంలో గత కొంతకాలంగా ఎస్సీ దళిత కాలనీలో కరెంటు సమస్య తీవ్రంగా ఉండడంతో 11వ వార్డ్ కౌన్సిలర్ పరశు రాములు మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో పలుమార్లు అధికారులకు సమస్య పరిష్కరించాలని కోరడంతో సమస్య పరిష్కరించడానికి మరిపెడ మున్సిపల్ 10 , 11 వార్డుల లో 25 కే.వి రెండు ట్రాన్స్ఫార్మర్లను అమర్చి విద్యుత్ సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు పాల్గొని ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించడం జరిగింది ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాట్లు చొరవ తీసుకున్న ఏఈ అన్నారపు పావని కి మున్సిపల్ చైర్మన్ సింధూర కి వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి కి కమిషనర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి విద్యుత్ ఎఈ అన్నారపు పావని సబ్యూయింజనర్ మైమోద్ ఫోర్ మెన్ , బందు యాకయ్య లైన్ ఇన్స్పెక్ట ర్ రమణయ్య లైన్మెన్లు బానోత్ బికోజి, నాగమల్లు కాంట్రాక్టర్ ఉమేశ్ గ్రామ పెద్దలు గోల్కొండ వెంకన్న, వీరబాబు బాష్పంగు ఎడే ల్లి సైదులు, గోల్కొండ ఉప్పలయ్య, పచ్చబండి వెంకన్న, , మిల్లుఉప్ప లయ్య ,ప్రభాకర్, వీరన్న, మున్సిపల్ సిబ్బంది అశోక్, ఉపేందర్ పాల్గొన్నారు

## కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్నకు విప్లవ జోహార్లు

### కోలా లక్ష్మీనారాయణ, సిపిఐ (ఎం.ఎల్ )న్యూ డెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి



అక్షర విజేత ఖమ్మం టౌన్
భారత విప్లవోద్యమంలో జరుగుతున్న పోరాటంలో పోరాట వీరులు జీవితమంతా ఉద్యమానికే అంకితం చేసిన కుటుంబంలో జన్మించిన కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్న పుట్టుకతోనే కమ్యూనిస్టుగా జన్మించాడు. నాటినుండి నేటి వరకు సమాజంలో ఉన్న అసమానతలు తొలగిపోవాలన్న లక్ష్యంతో పని చేశాడు. తాడుత పీడిత ప్రజలలో పట్టు సంపాదించాడు. అనేక రైతాంగ పోరాటాలకు, ఆదివాసీ గిరిజన పోరాటాలకు నాయకత్వం వహించాడు. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్న మరణ వార్త దిగ్భ్రాంతికి గురిచేసింది. అన్న మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్నకు విప్లవ జోహార్ అర్పిస్తున్నాం.... వారి కుటుంబానికి, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, పార్టీ శ్రేణులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసిన ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ.

# రైతుబాంధవుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణాలు మాఫీ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లక్ష రూపాయల రుణమాఫీ హామీని అమలు చేస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం.ప్రసాద్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి, వికారాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బిళ్లపాటి.రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, మిఠాయిలు తినిపించుకొని సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ముఖ్యమంత్రి రైతు బాంధవుడు అని కొనియాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన విధంగా రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సాధ్యమని అన్నారు. గతంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం రైతులకు మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాధం సత్యనారాయణ, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కిషన్ నాయక్, మాజీ జడ్పీటీసీ పట్లోళ్ల మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఐ ఎన్ టి యు సి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్

**- ప్రారంభించిన ఐ యన్ టీ యు సీ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు కొండా పద్మ**

**-లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 54 రకాల టెస్ట్ లు ఉచితం.**





అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
నగరంలో గాంధీ చౌక్ లో స్థానిక వర్తక సంఘము భవనం లో ఐ యన్ టీ యు సీ జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు వారి ఆదేశాలు మేరకు జిల్లా కార్యదర్శి గజ్జి సూర్యనారాయణ ఆధ్వర్యంలో సిఎస్సి ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది . హెల్త్ క్యాంపు ను ఐ యన్ టీ యు సీ మహిళ విభాగం అధ్యక్షురాలు కొండా పద్మ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేవంత్ 2లక్ష రుణ మాపి చేసి చరిత్ర సృట్టించారు. మాట నిలబెట్టుకున్నారు రేవంత్ , భట్టి , తుమ్మల , పొంగులేటి వారికీ ప్రత్యేక ధన్యవాదములు . లేబర్ కార్డు ఉన్న వారికీ 54 రకాల టెస్ట్ లు షుగర్ , థైరాయిడ్ , విటమిన్ డి , లివర్ , కిడ్నీ , మొదలగు అన్ని వైద్య పరీక్ష లు ఛేహించి ఆరోగ్యం గా ఉండాలన్నారు . ఈ కార్యక్రమం లో డాక్టర్లు సాయి కిరణ్ , అశోక్ , జిల్లా ఐ యన్ టీ యు సీ ఆర్గనైజషన్ సెక్రటరీ వీసరి అంజయ్య , పోతగాని రమణ కుమార్ , పతాని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు .

# రైతు రుణమాఫీ నిధులు విడుదల...ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
నారాయణాఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్ మండలం లో శివాయపల్లి గ్రామం లో శాసనసభ్యులు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి రైతు రుణమాఫీ గురుంచి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ చేపిన మాట ఇచ్చిన మాట ఎపుడు కాంగ్రెస్ పార్టీ తప్పలేదు అన్నాడు రాజశేఖర్ రెడ్డి చేసాడు రుణమాఫీ ఇపుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసాడు అని తెలిపారు బి ఆర్ స్ వాళ్లు రైతులు బాగుపడటం ఇష్టం లేక మొసలి కన్నీరు కరుస్తున్నారు అని తెలిపారు శంకరంపేట్ మండలంలో దాదాపు 2500 మందికి రుణ మాఫీ జరిగింది అని తెలిపారు రాష్ట్రం మొత్తం ముపై ఒక వేయిల కోట్ల రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కి దక్కుతుంది అని తెలిపారు రుణమాఫీ ఆగస్టు కంటే ముంది చేసి చూపించింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షులు రాయిని మధుసూదన్, మాజీ జడ్పీటీసీ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజేందర్, గౌడ్ వేణు గౌడ్,ఎంపీటీసీ సంతు సెట్, ఎంపీటీసీ రాజ్, ఎంపీటీసీ సాయిరెడ్డి, సంగమేశ్వర్ సెట్, పెర్మల్ గౌడ్, మాజీ ఎంపీపీ రాజు,బక్క రెడ్డి,మాజీ సర్పంచ్లు సత్యనారాయణ, నరేష్, అనంతరావు,అంజిరెడ్డి, నర్సింలు,సంగయ్య,జంగిర్, శివ, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు రైతులు లబ్దిదారులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పి. విజయ్.

# మున్సిపల్ అభివృద్ధికి అన్ని విధాల సహకారం

## స్పష్టమైన హామీ ఇచ్చిన శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

## స్పీకర్ కి ధన్యవాదాలు తెలిపిన మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ వినతి పత్రం అందజేశారు. గురువారం హైదారాబాద్ లో శాసన సభాపతి ని చైర్ పర్సన్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరగా స్పీకర్ సానుకూలంగా స్పందించారని చైర్ పర్సన్ తెలిపారు. అతి తొందరలో వికారాబాద్ అభివృద్ధికి కావాల్సిన నిధులు సమకూరబోతున్నాయని స్పష్టమైన హామీ ఇచ్చారని తెలిపారు.





## అక్షర విజేత వేములవాడ ఈరోజు వేములవాడ మున్సిపల్ పరిధి లోని ఎంపీడీవో ఆఫీస్ పక్కన నిర్మిస్తున్న పార్క్ పనులను కమిషనర్ పరిశీలించిన....! మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు -మాధవి రాజు .



ఈ సందర్భంగా ఎంపీడీవో ఆఫీస్ పక్కన గల నిర్మిస్తున్న పార్కును సందర్శించిన క్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ %ఎణాూ% నిధులు 2 కోట్ల రూపాయలు వెచ్చించి మున్సిపల్ పర్యవేక్షణలో నిర్మిస్తున్న ఎంపీడీవో ఆఫీస్ పక్కన గల పార్కు పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయని ప్రజలకు పిల్లలకు, వాకర్స్ కు ఆహ్లాదకరంగా ఉండేందుకు గతంలో మూల వాగు పక్కన పార్కును నిర్మించుకోవడం జరిగిందని ప్రజలకు మరింత దగ్గరగా అందుబాటులో ఉండే విధంగా పట్టణం నడి ఒడ్డున ఎంపీడీవో ఆఫీస్ పక్కన పార్కును ఏర్పాటు చేయాలని మా పాలకవర్గం తరపున గతంలో ఉన్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గారికి విన్నవించడం జరిగిందని వారు అధికారులతో మాట్లాడి స్థలం మరియు నిధులు శాంక్షన్ ఇవ్వడంతో పట్టణం లోని ఎంపీడీవో ఆఫీస్ పక్కన ప్రజలకు పిల్లలకు వాకర్స్ కు అందుబాటులో ఉండేవిధంగా ఈ పార్కు ను నిర్మించుకోవడం జరిగిందని వారన్నారు,అతి త్వరలోనే మిగతా పనులు పూర్తయిన తరువాత శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ప్రజాప్రతినిధులు అధికారుల చేతుల మీదుగా పార్కు ను ప్రారంభం చేసుకొని అందుబాటు లోకి రానున్నదని వారన్నారు.

## మహ్మద్ నగర్ మండల కేంద్రంలో రుణమాఫీ సంబురాల్లో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

### కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచే ప్రభుత్వం ఎమ్మెల్యే



అక్షర విజేత జుక్క నియోజకవర్గ ప్రతినిధి

ఈరోజు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మహ్మద్ నగర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ సంబురాల్లో రైతులతో కలిసి పాల్గొన్నారు.రుణమాఫీ ద్వారా రైతులను రుణ విముక్తులను చేస్తున్న శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాలాభిషేకం చేశారు.జుక్కల్ నియోజకవర్గ రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కృతజ్ఞతలు తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్నదని ఇది ప్రజా ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు.ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన పార్టీగా కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలుస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.రైతులను బ్యాంకుల చుట్టూ తిప్పి ఇబ్బందులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగష్టు 15 లోగా రుణమాఫీ చేస్తామని రైతులకు భరోసా ఇవ్వగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేసీఆర్ ఇది అసాధ్యమని ఎద్దేవా చేశారని, ఆ పార్టీ నాయకుడు హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తే ఏకంగా తాను రాజీనామా చేస్తానని సవాలు విసిరుతూ ప్రగల్బాలు పలికాడని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో అప్పుల పాలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రానికి ఆర్థిక భారమైనా కూడా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తూ ప్రజా ప్రభుత్వం అన్నం పెట్టే అన్నదాతల రుణం తీర్చుకుంటుందని అన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన బాల్కొండ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు గురువారం రోజున బాల్కొండ మండల ఎస్సై యాసిర్ అరాఫత్ మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి బాల్కొండ ఎస్సై యాసిర్ అ రాపత్ మాట్లాడారు. యువత ఇటీవల గంజాయి, డ్రగ్స్, కల్తీ కల్లు, కల్తీ మద్యానికి, పలు ఇతరత్రా మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, యువత గాని, విద్యార్థులు గానీ, ఇతర వ్యక్తులు గాని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఒకవేళ అలవాటు ఉంటే వీటిని మానుకోవాలని ఎస్సై సూచించారు. గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలై తమ కుటుంబాలను నాశనం చేసుకోవద్దని, అప్పుల పాలు కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. ఒకవేళ ఎవరైనా గంజాయి గానీ, ఇతరత్రా మాదకద్రవ్యాలను, మత్తు పదార్థాలను విక్రయిస్తే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని, వెంటనేపోలీసులు వచ్చి మత్తు పదార్థాలను, మాదక ద్రవ్యాలను నియంత్రిస్తామన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను పోలీస్ శాఖ గోప్యంగా ఉంచుతుందన్నారు. యువత గాని, ఇతర వ్యక్తులు గాని గంజాయికి, మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటికిబానిసలు కావద్దని, ప్రభుత్వాలు కల్పిస్తున్న ఎల్కేజీ నుండి పీజీ వరకు ఉన్నత స్థాయి విద్యా అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకొని తమ కుటుంబాల సభ్యులను పోషిస్తూ, కుటుంబానికి, తమగ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని బాల్కొండ ఎస్సై, యాసిర్ అరాపత్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్సై. హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకుల రిటైర్మెంట్ 65 సంవత్సరాలకు పెంచాలి

### టూటా అధ్యక్షులు డాక్టర్ ఏ.పున్నయ్య



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఉన్నత విద్యారంగంలో పనిచేస్తున్న విశ్వవిద్యాలయ అధ్యాపకులకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనల ప్రకారం 60 నుండి 65 సంవత్సరాలకు పదవీవిరమణ వయస్సు పెంచాలని, విశ్వవిద్యాలయాల్లో ఉన్నఅధ్యాపక అధ్యాపకేతర ఖాళీలను వెంటనే రిక్రూట్ చేయాలని టూటా అధ్యక్షులు డాక్టర్ ఏ.పున్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన ఎగ్జిక్యూటివ్ సమావేశంలో తెలంగాణయూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (టూటా) అధ్యక్షులు డా. పున్నయ్య మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పాలకులు ప్రభుత్వ విద్యారంగం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఉన్నత విద్యారంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. మానవ వనరుల అభివృద్దే రాష్ట్ర అభివృద్ధిలో కీలకంగా ఉంటుందన్నారు. టూటా ప్రధాన కార్యదర్శి డా.మోహన్ బాబు మాట్లాడుతూ రివైజ్డ్ పేరివిజన్ కమిటీ -2016 ప్రకారం అధ్యాపకులకు రావలసిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. అదేవిధంగా విశ్వవిద్యాలయాల లో పనిచేసే ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ తీర్మానాలను విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి ద్వారా ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంకు పంపారు. ఈ కార్యక్రమంలో టూటా ఉపాధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాజేశ్వరి, కార్యదర్శులు డాక్టర్ బాలకిషన్, డాక్టర్ నీలిమ కోశాధికారి, డాక్టర్ ఈ నాగరాజ్, ఈసీ మెంబర్లు డాక్టర్ ప్రసన్న రాణి, డాక్టర్ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు పట్టించుకోవడం లేదు చలారి బాలాజీ - బాధితుడు



మా గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం ప్రధాన సమస్య అవసరం లేని వీధుల్లో డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నారు.వర్షం వస్తే మా ఇల్లు మొత్తం జలమయం అవుతుంది.గతం లో ఈ సమస్య పై స్పందనలో కూడా ఫిర్యాదు చేశాం.అయినా సరే పరిష్కారం కాలేదు.ప్రాణాంతక కిటకాలతో పిల్లలతో భయానక వాతావరణం లో జీవనం సాగించాల్సి వస్తుంది. నూతన ప్రభుత్వం వారు మా సమస్య ఆచరణలోకి తీసుకొని ఈ సమస్య నుండి విముక్తి కలిగించాలని కోరుతున్నాం.

## ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులకు రుణ మాఫీ వర్తింపచేయాలి



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : రేవంత్ రెడ్డి ప్రభుత్వం రుణ మాఫీ చేయడాన్నిహర్షిస్తున్నామని కానీ ఎలాంటి నిబంధన లేకుండ రైతులందరికి రుణమాఫీని వర్తింప చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం ప్రభుత్వాన్ని కోరుతుందని జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. గురువారం మోపాల్ మండల కేంద్రంలో ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రుణాగ్రస్తులైన రైతుల ఖాతాలో రుణ మాఫీ డబ్బులను వేస్తున్నారని, జిల్లాలో సుమారు 1,80,000 పై చిలుకు రైతులు బ్యాంకుల ద్వారా పీఏసీఎస్ ల ద్వారా రుణాలు పొందినారని వీటితో పాటు స్వయం సేవ గ్రూపులలో, రైతు మిత్ర గ్రూపుల వద్ద తమ పంటలకు రుణాలు తీసుకున్నారని భూమయ్య అన్నారు. వీరందరికీ ఎలాంటి నిబంధనలు లేకుండా రుణమాఫీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరితోపాటు ముఖ్యంగా కౌలు రైతులు పొందిన రుణాలకు కూడా వర్తింప చేయాలని అన్నారు.కౌలు రైతులకు ఏలాంటి భద్రత లేదని, వీరు పంటలకు చేసిన అప్పులు ప్రకృతి కన్నీరు చేయడంలో పంట నష్టపోతే ఎలాంటి పరిహారం వారికి అందక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్న రైతులు అధికమని అన్నారు. అందుకని చిన్న కారు, మధ్య తరగతి రైతులతో పాటు కౌలు రైతులకు కూడా రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆగ్గు ఎర్రన్న, గంగాధర్, చిన్నయ్య, సాయిలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

### టియుడబ్ల్యూజె-ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఫకీరప్ప



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టియుడబ్ల్యూజె-ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఫకీరప్ప తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికై మొదటిసారి వికారాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయనకు స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన జర్నలిస్టులందరికి ఇంటి స్థలాలు వచ్చేలా కృషి చేస్తానని చెప్పారు. జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకుపోతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ఆర్ఎం గిరీశ్వర స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్, జిల్లా కోశాధికారి కుమ్మరి రాఘవేందర్, నాయకులు మహేష్, అశోక్, శ్రీకాంత్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఓ సి పి నందు గంజాయి, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

### చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు : సీఐ మందమర్రి



అక్షర విజేత రామకృష్ణాపూర్

రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం శ్రీనివాస్ ఐపిఎస్.ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఏ ఎన్ టి ఐ నార్కోటిక్ అవేర్నెస్ డే కార్యక్రమం లో భాగంగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాలక్ష్మి ఓసిపిలో గంజాయి, మాదక ద్రవ్యాల వాడకం, వాటి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మందమరి సీఐ శశిధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ. గంజాయి తదితర మాదగద్రవ్యాలపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని సీఐ అన్నారు. వారి పిల్లలను గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా ఉండాలని వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసుకోనవద్దని చెప్పారు. గ్రామంలో ఎవరైనా గంజాయి అమ్మినా, పీల్చిన తమ దృష్టికి తేవాలని, గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరు తమ వంతుగా కృషిచేయాలని కోరారు.అవగాహనా కార్యక్రమంలో 70 మంది ఓసిపి లేబర్స్, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

విజేత
శుక్రవారం జూలై 19,2024

## బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా ఎఐటియుసి సిపిఐ రాజ్ భవన్ ముందు ధర్నా



**అక్షర విజేత రామకృష్ణాపూర్**
రామకృష్ణాపూరు బ్రాంచ్ నాయకులు బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా ఎఐటియుసి సిపిఐ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగింది గత ప్రభుత్వాల మాదిరిగానే ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందని కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని తెలంగాణ రాష్ట్రం లోని బొగ్గు బావులను సింగరేణికి నామినల్ కేటాయించాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎలా అయితే గనులను వేలంలో పెట్టకుండా అక్కడి వారికి కేటాయించింది అదేవిధంగా సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏదైతే కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని హితవు పలికారు ఈ కార్యక్రమం లో సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని డివిజన్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్మిక నాయకులందరిని ధర్నా కార్యక్రమం పూర్తిచేయక ముందే పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ,సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ,ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఇప్పకయాల లింగయ్య ,ఆర్ కె పి సి హెచ్ పి పి సెక్రటరీ హరి రామకృష్ణ, ఆర్కే ఓసి ఫిట్ కార్యదర్శి రామకృష్ణ ,ఏరియా హాస్పిటల్ ఫిట్ సెక్రటరీ నాగేంద్ర బట్టు,మొదలగువారు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం నాగేష్ షేట్కార్



**అక్షరవిజేత, నారాయణఖేడ్:**
నారాయణాఖేడ్ నియోజికవర్గం నాగల్గిద్దా మండల్ ఎస్గి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ చెందిన నాయకులు అబ్దుల్ రహీమ్ సోదరుడు తయాబ్ లపై గ్రామానికి చెందిన గుర్తు తెలియని వ్యక్తులు తీవ్ర దాడి చేయడం జరిగింది.విషయం తెలుసుకొన్న ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ ఖేడ్ ప్రభుత్వం ఆసుపత్రి వెళ్లి చికిత్స పొందుతున్న రహీమ్, తయాబ్ పరామర్శించి డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందివ్వాలని తెలిపారు. ఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్అలీ,నారాయణాఖేడ్ నియోజికవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్,మోహినోదిన,శంకర్, గౌస్ చిస్తి, డ్యానియల్, పండరి తదితరులు ఉన్నారు.

## నేడు శ్రీశైలం దేవస్థానం తరపున అంకాలమ్మ వారికి బోనం సమర్పణ



**అక్షరవిజేత, శ్రీశైలం :**
శ్రీశైల దేవస్థానం లోక కళ్యాణం కోసం ఆషాడమాస మూలానక్షత్రం సందర్భంగా ఈరోజు శుక్రవారం నా క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాలమ్మవారికి దేవస్థానం తరుపున బోనం సమర్పించబడుతుంది. ఈ సందర్భంగా అంకాలమ్మ వారికి విశేషంగా పూజాదికాలు నిర్వహించబడతాయి. జనులందరికి ఆయురారోగ్యాలు చేకూరాని, అందరికీ సుఖసంతోషాలు కలగాలని బోనం సమర్పించడం జరుగుతుంది.ఆయురారోగ్యాలు చేకూరాని, అందరికీ సుఖసంతోషాలు కలగాలని బోనం సమర్పించడం జరుగుతుంది.

# ఏ ప్రభుత్వం రెండు లక్షల రైతు రుణమాఫీఅమలు చేసిన దాఖలాలు లేవు

## ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి





**అక్షర విజేత మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని బస్టాండ్ ముందుగల జాతీయ రహదారిపై సీ.ఎం. రేవంత్ రెడ్డి చిత్రపటానికి బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తో పాటు, మండల, గ్రామాల కాంగ్రెస్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, పాలభిషేకం నిర్వహించారు. అనంతరం మోర్తాడ్ బస్టాండ్ ప్రాంతం నుండి బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, మండల, గ్రామ, కాంగ్రెస్ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, వేలాది సంఖ్యలో కాలినడకన బస్టాండ్ ప్రాంతం నుండి ర్యాలీగా మోర్తాడ్ మండల కార్యాలయ లా పక్కనే గల రైతు వేదిక భవనం వద్దకు చేరుకున్నారు. రైతు వేదికలో సైతం సీఎం చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. అనంతరం బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్రంలో గాని, ఏ ప్రభుత్వం గానీ, ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి లేరని, ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు అందించిన ఘనత రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి దేఅని ఆయన గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో, రైతులను, మహిళలను, అన్ని వర్గాలను పథకాల పేరుతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత, అమలుచేసిన దాఖలాలు లేవన్నారు, అంతేకాకుండా పథకాల పేరుతో తమ కార్యకర్తలకే, తమ అనుచరులకు, ముడుపులు అందించిన వారికే పథకాలు అందాయని, నిజమైన అర్హులకు అందలేదని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన, అనతి కాలంలోనే సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి అందించారని, మొదటి విడతగా గురువారం రోజున ఒక లక్ష రుణమాఫీ చేయడం జరిగిందని, జూలై 31 లోపు 1,50,000 రుణమాఫీ ఉన్న రైతులకు రుణమాఫీ అందిస్తారని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆగస్టు 15లోపు పూర్తిస్థాయి రెండు లక్షల రుణమాఫీ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి అందించి తీరుతారని ఆయన పేర్కొన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రెండు లక్షల రుణమాఫీ సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసి అందిస్తున్నారని, అదేవిధంగా రైతు భరోసా, రైతు బీమా, రైతులు పండించే వరి పంటకు 500 రూపాయల బోనస్ అందిస్తారని, రైతుల సంక్షేమ ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు కృషి చేస్తున్నారని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు, మహిళలకు ప్రతి సిలిండర్ వెనుక 500 రూపాయల సబ్సిడీ, 2 యూనిట్లలోపు విద్యుత్ బిల్లుల మాఫీ సీఎం రేవంత్ రెడ్డిఅనతి కాలంలోనే అమలు చేయడం జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ మూడు నెలల పాటు కొనసాగడం వల్ల, అంతేకాకుండా గత సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పలపాలు చేయడం వల్ల, పథకాల అమలులో కొంత జాప్యం జరిగిందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర సైతం సీఎం రేవంత్ రెడ్డి కల్పిస్తారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆమె మేరకు, సీఎం రేవంత్ రెడ్డి ప్రతి మహిళకు, ప్రతి కుటుంబానికి, ప్రతి పథకాన్ని రాజకీయాలకతీతంగా, పార్టీల కతీతంగా, అవినీతి అక్రమాలకు తావు లేకుండా, అందించి రాష్ట్రాన్ని, రైతులను, మహిళలను, దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ సీ.ఎం. రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ప్రజా సేవకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతు వేదికలో రైతు రుణమాఫీ పై సీఎం రేవంత్ రెడ్డి స్వయంగ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఏకాకాలంలో రైతు రుణమాఫీ సీఎం రేవంత్ రెడ్డి చేయడంపట్ల ,సర్వత్ర రైతులు హర్షతీ రేఖాలు వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వ్యవసాయాన్ని పండగల చేస్తారని, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తారని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కొనియాడారు. ముందుగా బస్టాండ్ ప్రాంతంలో మండల, గ్రామ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, డీజే ను ఏర్పాటు చేసి, కాంగ్రెస్ కు చెందిన పాటలను పెట్టి టపాసులు కాలుస్తూ, రైతులతోపాటు డాన్సులు చేస్తూ రైతు రుణమాఫీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, మోర్తాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు జక్కం అశోక్, జిల్లా కార్యదర్శి గిర్మాజీ గోపి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకేట్ తీగల సంతోష్, ఎస్టి, సెల్ ,మండల అధ్యక్షులు సుంకేట్ సుధీర్, కిసాన్ కేత్ మండల అధ్యక్షులు భూత్పురం మహిపాల్, మాజీ ఎం.పీ.పీ.లు, కల్లెడ చిన్నయ్య, గిర్మాజీ గంగాధర్, ఎన్డీసీసీ డైరెక్టర్ మోత్కు భూమన్న, ఎస్సీ ,సెల్ అధ్యక్షులు సందీప్. తాజా మాజీ సర్పంచులు పరస దేవన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వై. శ్రీ. ఏలాల శ్రీనివాస్, మోర్తాడ్, సెట్పల్లి సొసైటీ చైర్మన్ సింగిడి రెడ్డి రాజేశ్వర్, శెట్పల్లి, మోర్తాడ్ సొసైటీ డైరెక్టర్లు, సుంకేట్ సాయిరాం, పాలెం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఏలేటి ప్రవీణ్, బ్రహ్మయ్య, కుంటా కిషన్, మునీర్, మండలంలోని ఆయా గ్రామాల అధ్యక్షా, కార్యవర్గ సభ్యులు ,కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రైతు రుణమాఫీ

### ఏకకాలంలో రుణమాఫీ పట్ల హర్షం వెలిబుచ్చిన అన్నదాతలు
### బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్న రైతులు
### వి.సి ద్వారా రైతులతో ముచ్చటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన రైతు రుణమాఫీ-2024 కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ ప్రసాద్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం రైతు సోదరులతో భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణంలోని మార్కెట్ కమిటీలో గల రైతు వేదిక నుండి స్థానిక శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ పద్మా శరత్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సంకేత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సహకార సంఘాల ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, బోధన్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రూ. 2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయడం పట్ల రైతులు హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. రైతు వేదిక వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, పరస్పరం మిఠాయిలు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా బోధన్ మండలానికి చెందిన యువ రైతు రవి మాట్లాడుతూ, రూ. 2 లక్షల రుణమాఫీ అమలులోకి తెచ్చి రైతాంగానికి ఎనలేని భరోసా అందించారని ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రుణమాఫీతో రైతులంతా ఎంతో సంతోషంగా ఉన్నారని, ప్రభుత్వానికి ఎల్లవేళలా రుణపడి ఉంటారని అన్నారు. గత పది సంవత్సరాల నుండి రైతును నిలబెట్టే నాయకుడు రాష్ట్రంలో లేకుండాపోయారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తోడ్పాటుతో సాగు రంగంపై గట్టి నమ్మకం ఏర్పడిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ, రుణమాఫీ ద్వారా రైతుల ఖాతాలలో రూ. 31 వేల కోట్లు జమ చేస్తున్నామని తెలిపారు. మొదటగా లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేయడం ద్వారా గురువారం ఒక్క రోజే రాష్ట్ర వ్యాప్తంగా రూ. 6098 కోట్ల రూపాయల నిధులను రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేశామని వివరించారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ జిల్లాలో రూ. 226 కోట్లు రుణమాఫీ కింద రైతుల అకౌంట్లలో పడ్డాయని సీఎం తెలిపారు. గత పాలకుల కారణంగా రాష్ట్రం 7లక్షల కోట్ల రూపాయల అప్పులలో కూరుకుపోయి, ప్రతీ నెల రూ. 7 వేల కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తోందని అన్నారు. అయినప్పటికీ, రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ హామీని అమలు చేస్తున్నామని అన్నారు. అన్నదాతకు మేలు చేకూర్చే అవకాశం లభించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, 16 సంవత్సరాల తన రాజకీయ ప్రస్థానంలో ఇదెంతో సుదినమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. ఏకకాలంలో రుణమాఫీ అమలు చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్రం యావత్తు దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రైతును రాజు చేయడమే తమ ప్రభుత్వ సంకల్పం అని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# డ్రైనేజీ వాటర్ తో తీవ్ర ఇబ్బంది

**వర్షం వస్తే చాలు నీట మునుగుతున్న ఇల్లు.**

**ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోని కార్యదర్శి.**

**డ్రైనేజీ నిర్మాణం తో సమస్య కి చెక్.**



**అక్షర విజేత నల్లజర్ల :** మండలం లోని చీపురుగూడెం గ్రామంలో లోతట్టు ప్రాంతం మొత్తం చిన్నపాటి వర్షానికే జలమయం అయ్యి ఇళ్లలోకి నీరు వచ్చి చేరుతోందనీ భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం అలాగే పెరిగిన తుక్కు తో పూడిక తీత పనులు చేపట్టక పోవడం తో ఈ సమస్య తలెత్తుతుందనీ భాదితులు తెలుపుతున్నారు.అలాగే ఈ సమస్యను స్థానిక సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్ళినా పట్టించుకోవడం లేదని.జిల్లా ఉన్నతాధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామంలో లోతట్టు ప్రాంత వాసులు కోరుతున్నారు.

## అధికారులు పట్టించుకోవడం లేదు చలారి బాలాజీ.- బాధితుడు.



మా గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం ప్రధాన సమస్య అవసరం లేని వీధుల్లో డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నారు.వర్షం వస్తే మా ఇల్లు మొత్తం జలమయం అవుతుంది.గతం లో ఈ సమస్య పై స్పందనలో కూడా ఫిర్యాదు చేశాం.అయినా సరే పరిష్కారం కాలేదు.ప్రాణాంతక కిటకాలతో పిల్లలతో భయానక వాతావరణం లో జీవనం సాగించాల్సి వస్తుంది. నూతన ప్రభుత్వం వారు మా సమస్య ఆచరణలోకి తీసుకొని ఈ సమస్య నుండి విముక్తి కలిగించాలని కోరుతున్నాం.

# నందిపేట్ లో ఘనంగా రుణమాఫీ సంబరాలు

**అక్షర విజేత, నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మంద మహిపాల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ లో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన రెండులక్షల రైతు రుణమాపి హామీని గురువారం తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నెరవేరుస్తున్న సందర్భంగా మండల కేంద్రంలోని స్వామి వివేకానంద చౌరస్తా నుండి రైతూ వేదిక వరకు రైతులు, నాయకులు,కార్యకర్తలు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్నారు.సిఎం వీడియో కాన్ఫరెన్స్ తర్వాత ముఖ్య మంత్రి,ఉప ముఖ్య మంత్రి, చిత్ర పటాలను పాలాభిషేకం చేయడం జరిగిందీ. ఈ కార్యక్రమంలో నిజాం సాగర్ కెనాల్ మాజీ చైర్మన్ యాల్ల సాయిరెడ్డి, పెంట ఇంద్రుడు, దమ్మాయిశ్రీను, లక్ష్మి నారాయణ , గోపి, సిలిండర్ లింగం, మాచర్ల గంగాధర్, యూసఫ్,ఖదీర్, దేవిదాస్, లోక హన్మాన్లు, ఎలిగేటి రాజు . గంగాయి, జితేందర్ నవీన్,నక్క బోజన్న, వైె ఏస్ గంగాధర్, తుకన్న, తుపాన్ భూమన్న, ఏర్రోల రవి, ఏర్రం పెద్ద పోశెట్టి,ఇందురు గాంధర్ ,మన్నె సాగర్ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ ఏడ్డిగారి నిఖిల్, హరీష్, నాగరాజ్, పవన్, తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పి.ఆర్.టి.యు తోనే సాధ్యం



**అక్షర విజేత మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం ఏరుగట్ల మండల కేంద్రంలో గల ఎయిర్ గట్ల గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పి.ఆర్టి.యు. టీ.ఎస్. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏరుగట్ల మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన, ముఖ్యఅతిథిగా విచ్చేసిన పి.ఆర్టి.యు. టీ.ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు సభ్యత్వ నమోదు ప్రారంభించి, అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ముందు నుండి ముందుండి పిఆర్టియు పోరాటం చేస్తూ, ఉద్యమాలు చేస్తూ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడం పి.ఆర్టి.యు ఉపాధ్యాయ సంఘం తోనే సాధ్యమని, పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిబీరెల్లి కమలాకర్ రావు అన్నారు.317, జీవో బాధితులను సొంత జిల్లాలకు తీసుకొస్తామని, 2003లో డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇప్పిస్తామని, అదేవిధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయిస్తామని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక పి.ఎస్. హెచ్ఎం పోస్టుల ద్వారా ఎస్. జి. టి. ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామని, బది అయిన ఎస్. జి. టి. ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ అయ్యేలా ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ సభ్యత నమోదు సమావేశం, కార్యక్రమంలో పి. ఆర్ .టి. యు. జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఆర్మూర్ డివిజన్ ఇంచార్జ్ లక్ష్మణ్ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసిందర్, గటాడి భాస్కర్, కార్యదర్శి సుధాకర్, జిల్లా కార్యదర్శి రాజశేఖర్, మండల బాధ్యులు సురేష్, పవన్, మండల ఉపాధ్యాయుల బృందం, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర పిలుపుమేరకు అచ్చంపేట బాలుర సంక్షేమ హాస్టల్స్ తనిఖీ



**అక్షర విజేత:అచ్చంపేట**
ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమైక్య రాష్ట్ర పిలుపుమేరకు సంక్షేమ హాస్టల్ తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వసతి గృహాల పరిస్థితి చాలా దారుణంగా ఉండేది ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ స్వస్థత గృహాలు తీరు ఏ మాత్రం మారలేదు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నట్టు ఇంకా దారుణంగా తయారవుతున్న వసతి గృహాల పరిస్థితి ఇప్పుడు రానున్న బడ్జెట్లో విద్యార్థుల మెస్ చార్జీలు పెంచవలసిందిగా అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేయడం జరిగింది,బిసి వసతి గృహంలో,అచ్చంపేటలో బాలుర వసతి గృహం భవనం ఎప్పుడు కూలిపోతుందో అనే పరిస్థితులు కళ్లగట్టినట్టు మన కనపడుతుంది కాబట్టి ఇక్కడున్న అధికారులు తక్షణమే స్పందించి ఈ యొక్క పాత బిల్డింగ్ ని కూల్చివేసి కొత్త బిల్డింగ్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఇక్కడ ఉన్న బాత్రూం సమస్య కూడా చాలా దారుణమైన పరిస్థితి ఉంది, అఖిలభారత విద్యార్థి సమైక్య డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా తక్షణమే సబ్బులు,పేస్టులు,బుక్స్, దుప్పట్లు,పెట్టెలు సకాలంలో విద్యార్థులకు అందించాలి అదేవిధంగా నాణ్యమైన భోజనము విద్యార్థులకు వడ్డించవలసిందిగా డిమాండ్ చేయడం జరిగింది.ఎందుకంటే ఇక్కడున్న పరిస్థితులు చూస్తే విద్యార్థులు చాలా భయభ్రాంతులకు గురవుతున్నారని తెలుస్తుంది కాబట్టి ఇటు విషయంపై ఉన్నత అధికారులు స్పందించాలి రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని ప్రహరీ గోడలు, సొంత బిల్డింగులు, బాత్రూం సమస్య, ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలు పెంచాలి ఈ బడ్జెట్ లోనే ప్రవేశపెట్టాలి తక్షణమే ప్రభుత్వం చొరువ తీసుకోవాలిని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరుణ్, కళ్యాణ్, ప్రవీణ్

# ఆడబిడ్డలకు 'కళ్యాణలక్ష్మి' చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్





**అక్షర విజేత, రాయికల్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన చెక్కులను జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. రాయికల్ పట్టణంలోని గుడేటిరెడ్డి సంఘ భవనములో రాయికల్ పట్టణ మరియు మండలానికి చెందిన 66 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన లబ్ధిదారులకు 66 లక్షల రూ:ల చెక్కులను, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 23 లక్షల 50 వేల రూ:ల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోర హనుమాన్లు, రాయికల్ తహసిల్దార్ ఖయ్యూం, ఎం.పీ.డీ.వో% డ% ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ చిరంజీవి ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలి ఎమ్మెల్యే







**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**
కాగజ్ నగర్ పట్టణంలోని పెట్రోల్ పంపు ఏరియాలో గురువారం మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు,ఎమ్ఏల్సి దండే విఠల్, జిల్లా ఉప పాలనాధికారి దీపక్ తివారి, మున్సిపల్ చైటర్మన్ షాహీన్ సుల్తానా,మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
శుక్రవారం జూలై 19,2024

STAY CONNECTED
SUBSCRIBE ENABLE NOTIFICATION

## తిమ్మరాజు చెరువుకు విడుదల చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ



**అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** ఏలేశ్వరంనగర పంచాయతీలో గల ఏలేరు జలాశయం గ్యాప్ నెంబర్ 6 ద్వారా తిమ్మరాజు చెరువు కి వంద క్యూసెక్కుల నీటిని ఏలేరు జలాశయం నుండి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఇరిగేషన్ అధికారులు గురువారం విడుదల చేశారు.అనంతరం తిమ్మరాజు చెరువు నుండి సుమారు 6500 ఎకరాలరైతుల పంట కాలువలకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నీరు విడుదల చేశారు.ఈ నేపథ్యంలో రమణయ్యపేట నుండి జె.అన్నవరం వరకు అద్వాన స్థితిలో ఉన్న ఆర్ అండ్ బి రోడ్డున ఎమ్మెల్యే పరిశీలించారు.సంభధిత ఆధికారులను తక్షణమే రోడ్డు మరమత్తు పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ వరుపుల తమ్మయబాబు,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు, బొదిరెడ్డి గోపి,మూదినారాయణస్వామి,పెంటకోట మోహన్,చిక్కాల లక్ష్మణరావు,బుద్ధ ఈశ్వరరావు,యాళ్ల జగదీష్,జగటాపు సూరిబాబు,పసల సూరిబాబు,బస్వా ప్రసాద్,బీజేపీ,జనసేన టీడీపీ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కొమురవెల్లిలో రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమం



**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలం మర్రిముచ్చల గ్రామంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో కొమురవెల్లి మండల రైతు సోదరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా రైతులతో సంభాషించడం జరిగింది. గురువారం రోజున లక్ష రూపాయల లోపు రుణము కలిగినటువంటి రైతులకు రుణమాఫీ చేయడం జరు గుతుంది. మొదటి దశలో భాగంగా కొమురవెల్లి మండలంలో 1048 మంది రైతులకు రుణమాఫీ చేయడం జరుగుతుంది. ఈరోజు ఈ కార్యక్రమంలో మర్రి మచ్చల రైతు వేదికలో ఏడీఏ రాధిక, ఏఓ నరేష్, కొమురవెల్లి మండల వివిధ గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది. లక్షలోపు రుణము కలిగి ఉండి రైతులు రుణమాఫీ జరగకపోతే వ్యవసాయ శాఖను సంప్రదించగలరని కొమురవెల్లి మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## కార్మికుల హక్కుల సాధన కై ఉద్యమించాలి.

### సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహా రెడ్డి.




**అక్షర విజేత,కొండమల్లేపల్లి.**
కొండమల్లేపల్లి మండలం లోని చెన్నారం లో సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పల్లా నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కుల ను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణ మాఫీ తో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, సహాయ కార్యదర్శి శేఖరా చారి, వీరస్వామి, ధర్మయ్య, ఇద్దయ్య, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలమల్ల ఆంజనేయులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మికత, ధార్మికత పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలి

**అన్యాయాలన్నింటికి రూపుమాపేందుకు భగవద్గీత మాత్రమే సమాధానం**

**పలువురు విష ప్రచారంతో గందరగోళం సృష్టిస్తున్నారు**

**విషం చింపే వారితో అప్రమత్తంగా ఉండాలన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి**

**వైభవలక్ష్మి దేవాలయంలో చివరి రోజు గీతా పారాయణ**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**
గీతా వాహిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అశాడ మాస భగవద్గీత పారాయణంలో భాగంగా గురువారం చివరి రోజు సందర్భంగా వైభవలక్ష్మి దేవాలయంలో పారాయణం నిర్వహించినట్లు గీతా వాహిని అధ్యక్షురాలు శ్రీదేవి సదానంద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గీతా పారాయణం ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలని, సమాజంలో భగవద్గీత పారాయణం చేయడం వళ్ళ ఆధ్యాత్మికత, ధార్మికత పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలన్నింటికి రూపుమాపేందుకు భగవద్గీత మాత్రమే సమాధానంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అలాయ నిర్వాహకురాలు స్వరూప రమేష్



మాట్లాడుతూ భగవద్గీత పారాయణం చేయడం కూడా పూర్వజన్మ సుకృతంగా అభివర్ణించారు. మన సంప్రదాయాలను ప్రతిబింబించేలా చేయడంలో భగవద్గీత యొక్క ప్రత్యేకత చాలా వుందని కొనియాడారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం హిందూ సమాజం జాగృతం కావాలని, అనేక ఎడారి మాతలు, నాస్తికులు ఇవాళ్ళ హిందూ సమాజంపై అనుమానం కలిగించేలా ఎన్నో ఆరోపణలు చేస్తూ వారి దేవుడే గొప్ప అనే విష ప్రచారంతొ గందరగోళం సృష్టించేలా చేస్తున్నారని ఆరోపించారు. నేడు అమెరికా నాసా వంటి సంస్థలు కూడా రామ సేతు నిర్మాణం నిజమేనని నిర్ధారించినా, కొంత మంది సెక్యులర్ వాదులు మూడ నమ్మకాలు నమ్మం, సైన్స్ ని మాత్రమే నమ్ముతాం అని చెప్పి, నాసా చెప్పిన విషయాన్ని కూడా అంగీకరించపోవడంతో వారు హిందూ మతంపై ఎంత విషం చిమ్ముతున్నారో తెలిపేందుకు నిదర్శనం అని అన్నారు. దైవాచింతన వళ్ళ మనకు కావాల్సిన ప్రశాంతత, మనసిక ఉల్లాసం కూడా ఏర్పడుతుందని చెప్పుకొచ్చారు. హిందూమతంలో మాత్రమే సమాజ శ్రేయస్సు కోసం పరితపిస్తారని, కేవలం హిందువులు మాత్రమే సర్వేజనా సుఖినోభవంతు అని కోరుకుంటారని అన్నారు. నాస్తిక వాదంతొ హిందూ మతంపై విషం చిమ్ముతున్న వారి పట్ల కూడా, హిందువులు, ముఖ్యంగా మహిళలు అప్రమత్తంగా వుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అలాయ అర్చకులు విక్రమ్, గీతా వాహిని ఉపాధ్యక్షురాలు మోనిగారి లావణ్య, ప్రధాన కార్యదర్శి జయశ్రీ, వరలక్ష్మి, ఝాన్సీరాణి, మాధురి, లక్ష్మి, విజయ, సంజీవరాణి, సరళ, సునీత, జ్యోత్స్న, నాగరాణి, అనురాధ, కరుణ, శిరీష, సరిత, రంజిత, సంతోష, గీతా వాహిని బృందం, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలి

## ఎస్సై జి. అనిల్ కుమార్ రెడ్డి



**అక్షర విజేత మోర్తాడ్ :** నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన కృష్ణవేణి విద్యాలయంలో మోర్తాడ్ మండల ఎస్సై జి,అనిల్ కుమార్ రెడ్డి, పోలీస్ బృందం ఆధ్వర్యంలో వాహనాల చట్టంపై,ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వాహనాల చట్టంపై, కఠినమైన ట్రాఫిక్ నిబంధనలపై ఎస్సై జి. అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. బైక్ పై గానీ, ఎలక్ట్రానిక్ స్కూటీలపై, నాలుగు చక్రాల వానాలపై ప్రయాణించే వాహనదారులు, తప్పనిసరిగా లైసెన్సు, సరి అయిన వాహనాలకాగితాలు, ఇన్సూరెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇటీవల మైనర్ బాలురు,బాలికలు, విద్యార్థిని, విద్యార్థులు, మైనార్టీ తీరని యువతి, యువకులు, సైతం వాహనాలను నడిపించి ప్రమాదాలకు గురవుతున్నారని ఎస్సై అన్నారు. మైనార్టీ నిండినవారు సైతం బైకులపై వెళ్లే, కారులపై వెళ్లే వాహనదారులు సైతం లైసెన్సులు, సరైన బైక్ కాగితాలు, ఇన్సూరెన్స్ , హెల్మెట్ అన్ని సరిగా దగ్గర ఉంచుకొని, హెల్మెట్ ధరించి బైక్ వాహనదారులు నడపాలని సూచించారు కార్లపై వెళ్లే వాన దారులు సైతం ట్రాఫిక్ నిబంధనలు, ప్రభుత్వం అమలు చేసిన నిబంధనలు పాటిస్తూ, కారులలోవెళ్లే వారు బెల్టులు తప్పనిసరిగా ధరించాలని, అధిక స్పీడు తో వెళ్ళవద్దని ఎస్ఐ సూచించారు. దేశవ్యాప్తంగా ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కఠినాతి కఠినమైన చట్టాలను త్వరలోనే అమలు చేయనున్నారని ఎస్సై తెలిపారు.బైక్ పై వెళ్లేవారు, కార్లలో వెళ్లేవారు తమ కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా నడుపుతూ, ఇంటికి క్షేమంగా చేరాలని ఎస్సై కోరారు. సరైన కాగితాలు లేకుండా, హెల్మెట్లు ధరించకుండా, బైక్ పై, కార్లలో వెళ్లేవారు ప్రభుత్వ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడిపాలని, లేనియెడల ప్రభుత్వ నిబంధనల మేరకు జరిమానాలు విధించాల్సి వస్తుందని, అంతే కాకుండా రెండు మూడుసార్లు వాహనదారులకు జరిమానాలు విధించిన, మారకపోతే చట్ట నిబంధనల మేరకు వాహనాలను సీజ్ చేయవలసి వలసి వస్తుందని ఎస్సై తెలిపారు. అంతేకాకుండా అధిక స్పీడుతో వెళ్లిన, ప్రభుత్వ నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు, పాటించకుండా ఇష్ట రాజ్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి, ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, ఎందరో వికలాంగులు అవుతున్నారని, ఇది వారి కుటుంబ సభ్యులకు తీర్చలేని నష్టం వాటిల్లుతుందని, తమ కుటుంబ పరిస్థితులను, కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురికాకుండా క్షేమంగా ఇంటికి చేరేలా వాహనా దారులు ట్రాఫిక్ నిబంధనలు ప్రభుత్వాన్నిబంధనలు పాటిస్తూ పోలీసులకు, ఆర్టిఏ అధికారులకు సహకరించాలని మోర్తాడ్ ఎస్సై జి. అనిల్ కుమార్ రెడ్డి కోరారు. అంతే కాకుండా విద్యార్థినిల, యువతుల, మహిళల సంక్షేమానికై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి సంరక్షణకై ఎన్నో కఠినమైన చట్టాలను అమలు చేసిందని, ఇటీవల మైనార్టీలు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవుతూ, తమ కుటుంబ సభ్యులకు ఆందోళన పరిస్థితులు కల్పిస్తున్నారని, అధికంగా తమ తల్లిదండ్రులకు నష్టపరుస్తున్నారని, వయస్సు నిండ ని వారు వాహనాలను నడపవద్దని ఎస్సై. సూచించారు. వాహనాలు నడిపేప్రతి ఒకరు ట్రాఫిక్ నిబంధనలు, వాహనాల నిబంధనలను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరైనా పోకిరిలు గాని, ఇతరత్రా వ్యక్తులు గాని విద్యార్థినిలను, యువతులను, మహిళలను వేధిస్తే, వెంటబడి సతాయిస్తే వెంటనే 100కు కాల్ చేయాలని, పోలీసులు వచ్చి పోకిరిలను, వేధించే వారిని క్షణాల్లో పోలీసులు వచ్చి వారిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తారని, మహిళల రక్షణకు కృషి చేస్తారని ఎస్సై. పేర్కొన్నారు. మహిళల, యువతుల, విద్యార్థినిల,రక్షణకై అన్ని గ్రామాలలో, సి టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సి. టీం లలో ఒక పోలీస్ కానిస్టేబుల్, అంగన్వాడి టీచర్, స్థానిక కార్యదర్శి, మండల అధికారి, పలు శాఖల అధికారులతో మహిళల రక్షణకై సి. టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా మహిళలు గాని, యువతులను గాని, విద్యార్థినిలను వేధిస్తే వెంటనే 100 కాల్ కు ఫోన్ చేస్తే, పోలీసులతోపాటు సి. టీం వచ్చి కాపాడుతుందన్నారు. మహిళల రక్షణకై చేపట్టిన చట్టాలను సైతం ఉపయోగించుకోవాలని ఎస్సై జి.అనిల్ కుమార్ రెడ్డి కోరారు. ఈ అవగాహన సదస్సులో కృష్ణవేణి విద్యాలయ ప్రిన్సిపల్, జాబ్రి, మహిళా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులబృందం, మోర్తాడ్ మండల ఏ.ఎస్.ఐ, హెడ్ కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హెూంగార్డులు, విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# 'సెల్ ఫోన్ 'ను అందజేసిన ఎస్సై

**అక్షర విజేత,రాయికల్:**
రాయికల్ పట్టణానికి చెందిన భువనగిరి భీమయ్య అనే వ్యక్తి గత కొన్ని రోజుల క్రితం తన మోబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. మొబైల్ ఫోన్ విషయమై స్థానిక పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేయగా, స్పందించిన పోలీసు యంత్రాంగం ఫోన్ ను కేంద్రీకృత మొబైల్ పరికరాల గుర్తింపుదారుల డాటా బేస్ ఆప్ (సి .ఈ.ఐ.ఆర్) ద్వారా ఫోను ను కనిపెట్టగలిగి, మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తి భువనగిరి భీమయ్యకు ఆ సెల్ ఫోనును రాయికల్ ఎస్సై టి.అశోక్ కుమార్ అందజేశారు. అనంతరం ఎస్సై అశోక్ మాట్లాడుతూ ఎవరైనా సెల్ ఫోనులు పోగొట్టుకున్న, దొంగలించబడ్డా మొబైల్ ఫోన్ కు సంబంధించిన ఐ.ఎం. ఈ. ఐ. రిజిస్ట్రేషన్ నెంబర్ తో మాకు ఫిర్యాదు చేసినట్లయి తద్వారా సదరు వ్యక్తి ఫోనును కనిపెట్టి పట్టుకుంటామని ఎస్సై టి. అశోక్ తెలిపారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION

## రైతు రుణ మాఫీ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్



అక్షర విజేత, నారాయణఖేడ్‌బీ
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన రైతు రుణ మాఫీ కార్యక్రమం నారాయణాఖేడ్ నియోజికవర్గం కల్హర్ మండల్ లోని రైతు వేదికల్లో ఏర్పాటు సమావేశం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షేట్కార్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్బంగా రాకేష్ షేట్కార్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ప్రభుత్వం రుణ మాఫీ చేయడం జరిగింది అన్ని తెలిపారుఈ కార్యక్రమం లో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోచన్న, దేవిదష్, శ్రీనివాస్ గౌడ్, నాగరాజు, శివకుమార్, సాయి చరణ్ రైతులు అధికారులు పాల్గొన్నారు.

## 80 లక్షల రూపాయలు వ్యయం తో మున్సిపల్ పార్క్ ఆధునీకరణకు శ్రీకారం

### శాసనసభ్యురాలు యనమల దివ్య.



అక్షర విజేత కోటనందూరు.
ఎమ్మెల్యే యనమల దివ్య పట్టణ సుందరీకీకరణకు బృహత్తర పధకాలకు రూపకల్పన చేసారు.ప్రాధాన్యత ప్రకారం అభివృద్ధి పనులకు కార్యరూపం ఇస్తున్నారు.ఈనేపథ్యంలో కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని పట్టణ సుందరీకీకరణలో ముందడుగు పడింది.పార్కుల అభివృద్ధిపై దృష్టి
పెట్టిన ఎమ్మెల్యే ఆదిశగా నిధులు వరద పారించారు.ఇందులో భాగంగా 80 లక్షల వ్యయంతో ఎడీబి బ్యాంక్ వద్ద ఉన్న మున్సిపల్ పార్కు ఆధునీకరణకు శ్రీకారం చుట్టారు.మున్సిపాల్టీ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యనమల దివ్య,మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు యనమల రాజేష్ హాజరైయ్యారు.పార్కు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సహకారంతో మరికొన్ని పార్కులను ఏర్పాటు చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో ,మాజీ చైర్మెన్లు ఇనుగంటి సత్యనారాయణ,కుసుమంచి శోభారాణి సత్యనారాయణ,టౌన్ టీడీపీ కార్యదర్శి మల్ల గణేష్, కుక్కడపు బాలాజీ,కమీషనర్ వెంకట్రావు, టీడీపీ సీనియర్ నాయకులు సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్, చింతంనీడి అబ్బాయి, పరవాడ తాతబాబు జనసేన సమన్వయకర్త చోడిశెట్టి గణేష్, టీడీపీ బీజేపీ జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పిట్లం వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ రాజీ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



అక్షర విజేత పిట్లం
కామారెడ్డి జిల్లా పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాంపూర్(కలన్) గ్రామానికి చెందిన పట్లోల్ల రాజిరెడ్డి తల్లి ఇటీవల మరణించడంతో గురువారం పిట్లం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాసరి రమేష్,మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి,రహమతుల్లా,గ్రామ మాజీ సర్పంచ్ మందడి నారాయణ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు.

## ధన్వాడలో ఘనంగా రైతు రుణమాఫీ వేడుకలు...

### ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం.







అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
ధన్వాడ: హన్వాడ మండల కేంద్రం లో చిట్టెం నర్సిరెడ్డి విగ్రహం నుండి రైతు వేదిక వరకు డప్పు మేళలతో, బాజా భజంత్రీలు, బానా సంచలతో, ఎద్దుల బండ్లతో సంబరాలు చేసుకుంటూ భారీ ర్యాలీ నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం నియోజవర్గంలోని ధన్వాడ మండల కేంద్రంలో,పేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి ఆధ్వర్యంలో గురువారం చిట్టెం నర్సిరెడ్డి చౌరస్తా నుండి రైతు వేదిక వరకు డప్పు మేళాలతో, బాజా భజంత్రీలు,బాణా సంచలతో,ధన్వాడ కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఎన్నడూ కనివిని ఎరుగని విధంగా భారీ ఎత్తున రైతు రుణమాఫీ సంబరాలు జరిపారు.తదుపరి రైతు వేదిక లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో రుణమాఫీ లో భాగంగా వివిధ మండలాల రైతులతో మాట్లాడారు. ఒక్క లక్ష బకాయి ఉన్న రైతుల ఖాతాలకు నిధులు విడుదల చేసే కార్యక్రమాన్ని రైతులు వీక్షించారు.ఈ కార్యక్రమంలో, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, ఎంపీడీవో, తహసిల్దార్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కావాలి నరహరి ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శివకుమార్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ వై. వెంకట్రామిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు చీర్ల సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు చిట్టెం రాఘవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిట్ల ఆనంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మమ్మల్ని రెగ్యులర్ చేయాలి అంటూ ధర్నాకు దిగిన ఆశవర్కర్లు

### ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును ముట్టడించిన ఆశా వర్కర్లు

### మద్దతు పలికిన సిపిఎం మండల నాయకుడు దుండి వీరన్న



అక్షర విజేత మరిపెడ:-
మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ను ముట్టడించిన ఆశ వర్కర్లు ఎంతో ఆశగా డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ కి వినతి పత్రం అందివ్వాలని వెళ్లిన వాళ్లందరికీ నిరాశ ఎదురయింది అయినప్పటికీ గేటు ముందు బైఠాయించి వాళ్ళ నిరసన వ్యక్తం చేశారు వాళ్లకు కావాల్సిన డిమాండ్లు తీర్చే వరకు పోరాటం చేస్తాం అన్నారు గత ఎన్నికల ముందు ఆశ వర్కర్లు డిమాండ్ చేసిన అటువంటివి గౌరవ వేతనం 18 వేల రూపాయలకు పెంపొందించి ఫిక్సిడ్ చేయాలి అని అలాగే గ్రామస్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశ వర్కర్లకు తగిన వేతనం తో పాటు అలాగే హెల్త్ కార్డులు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు అలాగే ఏఎన్ఎం పోస్టులలో మొదటి ప్రయారిటీ అనుభవం కలిగి ఉన్న ఆశ వర్కర్లకి ఇవ్వాలని డిమాండ్ చేశారు తదితర సమస్యలు ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని 24 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో మా గురించి మా కున్న సమస్యల గురించి మాట్లాడాలి అంటూ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ను యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మరిపెడ మండల ఆశా వర్కర్లు అంత డిమాండ్ చేశారు అదేవిధంగా ఈరోజు విధులకు హాజరు కావడం లేదు అని కలెక్టర్ కి లేకను కూడా అందివ్వడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి నాడు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆశ వర్కర్ల పట్ల వివక్షత చూపకుండా సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మరిపెడ మండల యూనియన్ నాయకులు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## నందిపేట్ లో ఘనంగా రుణమాఫీ సంబరాలు

అక్షర విజేత, నందిపేట్ : నందిపేట్ మండల కేంద్రంలో మండల్ కాంగ్రెస్ పార్టి అద్యక్షులు మంద మహిపాల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టి వరంగల్ లో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన రెండులక్షల రైతు రుణమాపి హామీని గురువారం తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నెరవేరుస్తున్న సందర్భంగా మండల కేంద్రంలోని స్వామి వివేకానంద చౌరస్తా నుండి రైతూ వేదిక వరకు రైతులు, నాయకులు,కార్యకర్తలు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్నారు.సిఎం వీడియో కాన్ఫరెన్స్ తర్వాత ముఖ్య మంత్రి,ఉప ముఖ్య మంత్రి, చిత్ర పటాలను పాలాభిషేకం చేయడం జరిగిందీ. ఈ కార్యక్రమంలో నిజాం సాగర్ కెనాల్ మాజీ చైర్మన్ యాల్ల సాయిరెడ్డి, పెంట ఇంద్రుడు, దమ్మాయిశ్రీను, లక్ష్మి నారాయణ , గోపి, సిలిండర్ లింగం, మాచర్ల గంగాధర్, యూసఫ్,ఖదీర్, దేవిదాస్, లోక హన్మాన్లు, ఎలిగేటి రాజు . గంగాయి, జితేందర్ నవీన్,నక్క బోజన్న, యై ఏస్ గంగాధర్, తుకన్న, తుపాన్ భూమన్న, ఏర్రోల రవి, ఏర్రం పెద్ద పోశెట్టి,ఇందురు గాంధర్ ,మన్నె సాగర్ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ ఏడ్డిగారి నిఖిల్, హరీష్, నాగరాజ్, పవన్, తదితరులు పాల్గొన్నారు

## కొండపాక రైతు వేదికలో రైతు రుణమాఫీ సంబరాలు



అక్షర విజేత కొండపాక
రైతు రుణమాఫీ సంబరాలు కొండపాక లో ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం కొండపాక రైతు వేదికలో హైదరాబాదులో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి రుణ మాఫీ పంపిణి లైవ్ కార్యక్రమాన్ని రైతులు నాయకులు వీక్షించారు. రేవంత్ రెడ్డి చెప్పిన విషయాలను రైతులు కోసం చేసే సంక్షేమ పథకాలు వివరాలను చూశారు. అనంతరం టపాకాయలు కాల్చి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, కొండపాక కుకునూరుపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసరి లింగారావు, విరుపాక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కోసం ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసి మాట నిలబెట్టుకున్నాడు అన్నారు. విమర్శించిన ప్రతిపక్ష నాయకులు ఇప్పుడు ఏం మాట్లాడతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలతోపాటు అన్ని వర్గాల అభ్యున్నతికి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిని ప్రియదర్శిని, ఏ ఈ ఓ రమ్యశ్రీ. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ దీపక్ నాయక్ కాంగ్రెస్ నాయకులు కనకరాములు, బూర్గుల సురేందర్ రావు, అరపల్లిమహాదేవ్ గౌడ్, కందూరి ఐలయ్య . ఏర్పుల మల్లేశం . సిద్దులు. పరశురాములు గంగాధరు పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## సరస్వతి ఆలయానికి జన్మదిన కానుక...



అక్షర విజేత/మరికల్/ధన్వాడ
మరికల్ :నారాయణపేట. జిల్లా మరికల్ కేంద్రంలో నిర్మిస్తున్న సరస్వతి దేవి ఆలయా నిర్మాణానికి తమ వంతు సహాయంగా పీస్ ఏంజెల్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రఘు జీవన్ కుమారుడు కోట్ల అతిథి జన్మదిన సందర్భంగా 5116 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జగదీష్ ,దుబాయ్ రాములు కృష్ణయ్య ,వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల వీడియో సాంగ్ ఆవిష్కరించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ** : బోనాల పండుగ ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో అమ్మవారి ఆలయాలలో బోనాలు సమర్పించడం,కులాలకు అతీతంగా కలిసి నిర్వహించే బోనాల పండుగ విశిష్టతను చాటే విధంగా రూపొందించిన వీడియో సాంగ్ ను ఆవిష్కరించడం ఆనందంగా ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. గురువారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో ప్రతీక అయిన బోనాల పండుగ వీడియో సాంగ్ ను రూపొందించిన సాయి లహరీ స్టూడియో ద్వారా మొట్టమొదటి అమ్మవారి బోనాల పాటను ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అద్భుతమైన బోనాల ఆడియో రచించిన సింగర్ సాయి లవోలా, అంజలీలను ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. నా చేతుల మీదుగా అమ్మవారి పాటను రిలీజ్ చేయడం ఆనందంగా ఉందన్నారు. వీడియో షూటింగ్ ఎడిటింగ్ చాలా అద్భుతంగా చేసిన టీం అందరిని అభినందించారు. అమ్మవారి ఆశీర్వాదంతో భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సాయి లవోల ,అంజలి ,క్రాంతికుమార్, కొరియోగ్రాఫర్ తోట



ప్రశాంత్, కెమెరా ,వెంకట్ వర్మ ,మ్యూజిక్ విజయ్ ఐలేని, ఆర్ట్ డైరెక్షన్ క్రాంతికుమార్,రాజు, ఎడిటింగ్ శ్రీకాంత్ బెజుగం, లవోల స్టూడియో యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పథకం డబ్బులు రైతు చేతికి అందాలి

## బ్యాంకర్లకు కలెక్టర్ స్పష్టీకరణ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి** : రైతులకు లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకం డబ్బులు సంబంధిత రైతుల చేతికి అందాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టం చేశారు. ఈ మేరకు బ్యాంకర్లు చొరవ చూపుతూ ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా తోడ్పాటును అందించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రుణమాఫీ పథకం కింద మొదటగా లక్ష రూపాయల లోపు పంట రుణాలు కలిగి ఉన్న రైతుల ఖాతాలలోకి ప్రభుత్వం నిధులను జమ చేయనుందని, దీని వల్ల జిల్లాలో **44469** మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని కలెక్టర్ తెలిపారు. మరో పక్షం రోజులలో లక్షన్నర, రెండు లక్షల రూపాయల రుణాలు కలిగిన రైతులకు కూడా రుణమాఫీ నిధులను అందజేయనుందని అన్నారు. రుణమాఫీ కింద ప్రభుత్వం నుండి వచ్చిన డబ్బులను నేరుగా రైతుల విత్ డ్రా చేసుకునేలా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రుణమాఫీ నిధులను పాత బకాయిలు, ఇతర రుణాల కింద మినహాయించుకోకూడదని, ఈ విషయాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని బ్యాంకుల అధికారులకు తెలియజేయాలని సూచించారు. రుణమాఫీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయాన్ని పెంపొందించుకుని ఈ ప్రక్రియను సాఫీగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు వచ్చేలా చూడాలని హితవు పలికారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తేవాలని, రుణమాఫీ నిధుల కోసం బ్యాంకులకు వచ్చే రైతులతో స్నేహపూర్వకంగా, సంయమనంతో వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంకేత్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చవాన్, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

# మండల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**. . . విద్య, వైద్య రంగాల పనితీరును నిశితంగా పర్యవేక్షించాలి**

**. . . సమీక్షా సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి** : మండల స్పెషల్ ఆఫీసర్లుగా నియమితులైన వివిధ శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. వారానికి కనీసం రెండు రోజులు తప్పనిసరిగా మండలాలను సందర్శించాలని, ముఖ్యంగా విద్య, వైద్య రంగాల పనితీరును నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో గురువారం మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, వసతి గృహాలు, ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను గమనించాలని అన్నారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా మలేరియా, డయేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సోకితే, అలాంటి ప్రాంతాలలో విస్తృత స్థాయిలో నివారణ చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. వ్యాధులు వ్యాప్తి చెందేందుకు కారణమయ్యే పారిశుధ్య సమస్య తలెత్తకుండా శానిటేషన్ వ్యవస్థను, తాగునీటి సరఫరా తీరుతెన్నులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల, హాస్టళ్లలో విద్యార్థులతో పాటు బోధన, బోధనేతర సిబ్బందికి, మధ్యాహ్న భోజనం తయారు చేసే వారికి కూడా హెల్త్ చెక్ అప్ చేయించాలని, దీనివల్ల సీజనల్ వ్యాధులు ఒకరినుండి మరొకరికి సంక్రమించకుండా నివారణ చర్యలు చేపట్టేందుకు వీలవుతుందన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించాలని, మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమం కింద ఆయా యూనిట్లు గ్రౌండింగ్ అవుతున్నాయా అన్నది క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఎంపిడిఓలు, మండల అధికారులతో పాటు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులతో వారానికోసారి సమావేశమై మండలాల్లోని అన్ని గ్రామాలలో





పరిస్థితులను తెలుసుకోవాలని అన్నారు. ప్రభుత్వ బడులలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పరిశీలించి రెండు రోజుల్లోపు నివేదికలు అందించాలని గడువు విధించారు. జిల్లాలో అవెన్యూ ప్లాంటేషన్ కు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున, రోడ్లకు ఇరువైపులా విరివిగా మొక్కలు నాటేలా చొరవ చూపాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అవెన్యూ ప్లాంటేషన్ చేపడితే, గ్రామ పంచాయతీలకు ఆదాయం సైతం సమకూరేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అన్ని మండలాల్లో వనమహోత్సవం లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలని, వచ్చే రెండుమూడు నెలల పాటు ఎంతో అప్రమత్తంగా ఉంటూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# కుక్కల బెడద నుంచి నగర వాసులను కాపాడండి

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ** : నగరంలో కుక్కల బెడద రోజురోజుకీ పెరుగిపోతుందని చిన్నపిల్లల పైన, పెద్ద వాళ్ళ పైన, బైకులపై వెళ్తున్న వాళ్లపైన దాడులకు పాల్పడుతున్నాయని వాటి నుంచి కాపాడాలని సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలోని అధికారికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుజాత మాట్లాడుతూ కుక్కల బెడద నుంచి ప్రజల ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని, అలాగే వీధుల్లో పిచ్చికుక్కల బెడద విపరీతంగా పెరిగిందని, రోడ్లపైన పశువులు ఎక్కడికక్కడ



నిలిచి ఉండడం వల్ల వచ్చే పోయే ప్రజలకు అవి తోపులాడుకుంటూ ప్రజలపైకి రావటం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వాటిని గోశాలకు తరలించి రోడ్లపై ప్లాస్టిక్ తిని పశువులు మరణిస్తున్నాయని, వాటి ప్రాణాన్ని కాపాడాలని కోరారు. అలాగే నగరంలో వర్షాల కారణంగా రోడ్లపై గుంతలు ఏర్పడి ఎక్కడికక్కడ గుంతల్లో నీళ్లు నిలిచిపోవడం వల్ల ప్రమాదాలు ఏర్పడుతున్నాయని, నిలిచిన నీళ్ల వల్ల దోమలతో సీజనల్ వ్యాధులు ఎక్కువగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నగర నాయకులు కటారి రాములు. నలవాల నరసయ్య పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రమాదాలను అరికట్టండి




**అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి:**

ప్రత్తిపాడు లో రాష్ట్ర హైకోర్టు,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు హెల్మెట్ ధరించండి ప్రమాదాలు అరికడదాం అనే నినాదంతో ప్రతిపాడు కోర్టు నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ సభ్యులు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జ్ కాటం భానుపాల్గొన్నారు. ఈసందర్భంగా ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ రాష్ట్ర నాయకులు బుగత శివ బార్ అధ్యక్షులు కుక్కుటేశ్వరావు మీడియాతో మాట్లాడుతూ ప్రయాణం చేసేటప్పుడు అతివేగం వలన ప్రమాదాలు జరగడం వలన కుటుంబాలకి దూరమైపోతున్నారని,ప్రధానంగా లైసెన్స్ లేని ప్రయాణం నేరం సీటు బెల్టు ధరించి కారు నడపాలని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని బుగత శివ అన్నారు.మండల్ లీగల్ సర్వీస్ కమిటీ తరఫున వేగం వద్దు ప్రాణం ముద్దు సామాజిక భద్రత అందరి బాధ్యత అని ఆయన కోరారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెంచేందుకు స్పెషల్ డ్రైవ్






**అక్షర విజేత / పెంట్లవెల్లి**

రెండున్నరేళ్ల వయసు నుంచి ఐదేళ్ల పిల్లల వరకు అంగన్‌వాడీ పంపాలని అంగన్వాడి టీచర్లు గోపాలపురం గ్రామంలో అమ్మ మాట%-%అంగన్‌వాడీ బాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిచాలని కోరారు.ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని కోరారు. గర్భిణీలు, బాలింతలు, చంటి పిల్లలకు అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే సేవలు గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మంచి పౌష్టికాహారమైన గడ్డు, బాలామృతం, పోషక విలువలతో కూడిన భోజనం అందిస్తూ పిల్లల్లో నైపుణ్య అభివృద్ధిని మెరుగుపరుస్తున్నామని అన్నారు.ఇలాంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకోకుండా తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాల మోజులో పడి రెండు సంవత్సరాలు కూడా నిండని పిల్లలను బడులకు పంపుతున్నారని అన్నారు. రెండున్నర సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీలకు పంపించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, శాలయ్య, అంగన్వాడి టీచర్లు కృష్ణవేణి,నాగలక్ష్మి ,భాగ్యలక్ష్మి,విద్యార్థులు పాల్గొన్నారు,

# విద్యార్థులకు చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి




**అక్షర విజేత కొండపాక** విద్యార్థులకు చట్టాల పై సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలి తోగుట సీఐ షేక్ లతిఫ్ అన్నారు. గురువారం కుకునూర్ పల్లి మండలం లకుడారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీటీం అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా విద్యార్థులకు చట్టల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలు లకు విద్యార్థులు లకు రక్షణ కల్పించేందుకు ఉన్న చట్టాలు తెలుసుకోవాలి అని ఎది గూడ్ టచ్,ఎది బ్యాడ్ టచ్ గల గురించి ఫోక్సో చట్టం పై అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణ ను అలవరుచుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జానాకిరాం రెడ్డి టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైంది

### ఆత్రం సుగుణక్క



అక్షరవిజేత,జైనూర్ :
జైనూర్: కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైందని ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీలో భాగంగా..రూ. లక్ష మాఫీచేస్తూ రైతుల ఖాతాల్లో నగదు జమ చేయటంతో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆత్రం సుగుణక్క హాజరై మండల కేంద్రంలోనీ ప్రధాన వీధుల గుండా రైతులతో కలిసి భారీ ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం సుగుణక్క మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రుణమాఫీ అమలు చేయటం జరిగిందని, తొలివిడతగా రూ.1 లక్ష లోపు రైతు రుణాలు మాఫీ చేయటం జరిగిందని పేర్కొన్నారు.గత భారాస ప్రభుత్వం 10 ఏళ్ల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి రుణమాఫీకి శ్రీకారం చుట్టిందని, ఇంతటి సాహసోపేత నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గానికి ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీని నెరవేర్చుకున్న కాంగ్రెస్ పార్టీ



అక్షరవిజేత,సంగెం :
రుణమాఫీ నిధులు రైతుల ఖాతాలోకి 7 వేల కోట్లు విడుదల చేయడం చారిత్రక సంఘటన అని రైతులలో ఆనందం నింపిన రోజు అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు గురువారం సాయంత్రం 4గంటలకు 7వేల కోట్లు రుణమాఫీ రైతుల ఖాతాల్లోకి జమ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇచ్చిన సందేశాన్ని సంగెం ప్రజాప్రతినిధులు, రైతులు గురువారం లక్ష రూపాయల వరకు రైతు రుణాలకు 7కోట్ల రూపాయల నిధులను విడుదల చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేరుఇస్తూ వరంగల్ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మాజీ అద్యక్షులు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నందుకు వరంగల్ జిల్లాలో పెద్ద బహిరంగ సభ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేరుఇస్తూ వరంగల్ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మాజీ అద్యక్షులు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నందుకు వరంగల్ జిల్లాలో పెద్ద బహిరంగ సభ రాహుల్ గాంధీ తో నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలపడంతో జిల్లా రైతులలో ఉత్సాహం మరింత పెరిగిందని అన్నారు అట్టి హామీని నేరవేర్చేందుకు ఆగస్టులోపే మూడు దశల్లో రుణమాఫీ పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపి గురువారం సాయంత్రం 4గంటలకు 7వేల కోట్లు రుణమాఫీ రైతుల ఖాతాల్లోకి జమచేయడంతో రైతులు చాలా ఆనందంతో సంబరాలు జరుపు కుంటున్నారని అన్నారు.రుణమాఫీ విషయంలో రేషన్ కార్డు కొలమానం కాదని కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి రేషన్ కార్డు అడిగారని సిఎం చెప్పి రైతులలో ఉన్న అపోహలను తొలగించారని అన్నారు ఈ కార్యక్రమంలో ఏవో యకైయ ,సాగర్, ఎమ్మార్వో రాజకుమార్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ అనిల్, సంగెం మండల మహిళా అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్యారాణి ,సంగెం మండల అధ్యక్షుడు చొల్లెటి మాధవరెడ్డి , తదితులున్నారు.

## ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్కి ఎం జగన్నాధపురం .గ్రామంలో ఘన సత్కారం



అక్షర విజేత.. అచ్చుతాపురం
అచ్చుతాపురం మండలం మడుతూరు గ్రామంలో నేడు ఎలమంచిలి శాసనసభ్యులు శ్రీ సుందరపు విజయ్ కుమార్ విజయోత్సవ సభ అత్యంత ఘనంగా జరిగింది ముందుగా కొండకర్ల జంక్షన్ నుండి వందల బైకులతో ర్యాలీ మరియు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్కి జనసేన పార్టీ ప్రకాష్ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలకడం జరిగింది అనంతరం ఎం జగన్నాధపురం గ్రామం నందు గల శ్రీ వినాయకుడు గుడి వద్ద వరకు ర్యాలీగా రావడం జరిగింది మార్గమధ్యలో ఎం జగన్నాధపురం గ్రామ మహిళలంతా మంగళహారతులు పట్టారు అనంతరం బహిరంగ సభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ ఎం జగన్నాధపురం.గ్రామం సుందరపు విజయ కుమార్
గ్రామం అని అన్నారు రాజకీయ నాయకులు కారణంగానే నేడు ప్రజలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని గత 15 సంవత్సరాలుగా పనిచేసిన ఎమ్మెల్యే భూ దోపిడీల కారణంగా అనేక మంది ప్రజలు ఇబ్బంది పడ్డారని మంచినీటి సమస్యతో పాటు డ్రైనేజ్ సమస్యలు పరిష్కరించి వినాయకుడు గుడిలో దర్శించుకుని. అదేవిధంగా స్థానిక యువతకు పరిశ్రమల నందు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు ఎమ్మెల్యే చేతుల మీదుగా క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసేన పార్టీ ప్రధాన జగన్నాధపురం )లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కూటమి నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి



అక్షరవిజేత, బోయిన్ పల్లి :
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మాజీ సర్పంచుల జేఏసీ జిల్లా కమిటీ అధ్యక్షుడీ సమక్షంలో సర్పంచులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లింపు కొరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకోవడం జరిగింది.రాజన్న సిరిసిల్ల జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలందరికీ ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శీనన్న మరియు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకి మరియు మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్య నారాయణకి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది.మన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కి మరియు శ్రీధర్ బాబుకి మరియు పంచాయతీరాజ్ మంత్రి సీతక్క కి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి కి గవర్నర్ కి వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. అనంతరం మళ్లీ భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని నిర్ణయించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మరియు నాయకులు అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్, ఉపాధ్యక్షులు గనుప శివజ్యోతి, ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, కోశాధికారి వెన్నమానేని వంశీకృష్ణ రావు, కార్యదర్శి చల్ల నారాయణ, సంయుక్త కార్యదర్శి వలకొండ వేణుగోపాలరావు, కోలా నరసయ్య,కార్యవర్గ సభ్యులు బూర్గుల నందయ్య, కేర్తిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, తాడేపు ఎల్లం,దోమకొండ ఎల్లం, ఊరాడి రాంరెడ్డి, పడిగల రవీందర్, గాండ్ల సుమతి, రవి నాయక్ పాల్గొన్నారు.

## కన్మనూరు లో వన మహోత్సవ కార్యక్రమం,





అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
పేట జిల్లా మరికల్ మండలం లోని కన్మనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా మరికల్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మురళీ పాఠశాలలో మొక్కలు నాటి గ్లోబల్ వార్మింగ్ , వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొనేలా ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని ఉపాధ్యాయులను, విద్యార్థులను మరియు గ్రామ యువకులను ఉద్దేశించి మాట్లాడారు.అదేవిధంగా విద్యార్థిని , విద్యార్థులు శ్రద్ధతో చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బాల నారాయణ, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, గోపాల్ రెడ్డి,వెంకట రెడ్డి, పవన్, సుహాసిని, సుమత, పిడి రవికుమార్,శ్రీనివాస్, మల్లేష్, సి ఆర్ పి శివకుమార్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ నర్సిములు, మతీన్, పంచాయతీ కార్యదర్శి రమేష్ యువకులు పాల్గొన్నారు.

## హామీల అమలుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది.

### -ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి చిత్రపటాలకు రైతుల పాలాభిషేకం.

### -రైతు వేదిక నుండి ఇందిరా గాంధీ చౌరస్తా వరకు బైకు ర్యాలీ,







అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
మరికల్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశానుసారం మరికల్ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో రైతులు రుణమాఫీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శివకుమార్ రెడ్డి చిత్రపటాలకు రైతులు పాలాభిషేకం చేశారు. మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఎన్నడూ కనివిని ఎరుగని విధంగా భారీ ఎత్తున రైతు రుణమాఫీ సంబరాలు జరిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మూడు విడతలుగా రుణమాఫీ జరుగుతుందని మొదటి విడతగా లక్ష రూపాయల లోపు రెండో విడతగా లక్ష 50 వేల వరకు మూడో విడతగా రెండు లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం లోనే రైతులకు న్యాయం ఇచ్చిన మాట నిలబెట్టడం మే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బెలగుంది వీరన్న ,గొల్ల కృష్ణయ్య,పట్టణ అధ్యక్షులు హరీష్,గోవర్ధన్,పాలముని రామకృష్ణ, టైసన్,బొంత మొగులయ్య,మాజీ ఎంపీటీసీ గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి సేవా బృందం ఆధ్వర్యంలో మొక్కలు నాటు కార్యక్రమం.



అక్షర విజేత.. అచ్చుతాపురం
అచ్చుతాపురం..సత్య సాయి సేవ సంస్థ లు అనకాపల్లి జిల్లా ప్రేమతరు కార్యక్రమంలో భాగంగా పర్యావరణం ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యమైనది ప్రతిరోజు పర్యావరణం గొప్పతనం గురించి సందేశం షేర్ చేయడానికి పరిమితమవుతున్నారు. పర్యావరణ పరిరక్షణకై మన వంతు కృషి చేస్తే రాబోయే తరాలకు మంచి పర్యావరణాన్ని వాతావరణాన్ని అందించినవారు అవుతాము పొల్యూషన్ నివారిద్దాం అనే నినాదంతో కస్తూరిబా బాలిక విద్యాలయం అచ్యుతాపురం నందు శ్రీ సత్య సాయి భజన మండలి హరిపాలెం అందలా పల్లి ఆధ్వర్యంలో సుమారు 100 మొక్కలను పంపిణీ చేసి స్కూలు ఆవరణలో మొక్కలు మామిడి, జావా, నేరేడు నల్లమద్ది, దానిమ్మ మొదలైన మొక్కలు శ్రీ కశిరెడ్డి అప్పలనాయుడు శ్రీ సత్యసాయి అనకాపల్లి జిల్లా అధ్యక్షుడుశ్రీ రాజుగారు సంస్థ నిర్వాహకులు శ్రీ కామరాజశ్రీ సుబ్రహ్మణ్య స్వామి గారు, రాజశేఖర్ రామారావు గారు, శంకర్ గారు పట్నాయక్ కర్రిఆది నాగేశ్వరావు మరియు ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి మరియు పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## విజయసాయిరెడ్డి మీడియా ప్రతినిధులపై చేసిన వ్యాఖ్యలను ఖండించిన జర్నలిస్టులు....




అక్షర విజేత కోటనందూరు.

వైఎస్ఆర్సిపి నాయకుడు రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి ఇటీవల విశాఖపట్నంలో మీడియా ప్రతినిధులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు కాకినాడ జిల్లా,తుని నియోజకవర్గ జర్నలిస్టులు నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం తహాశిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంఘ నాయకులు మాట్లాడుతూ విజయసాయిరెడ్డి పై వచ్చిన ఆరోపణల మీద వివరణ ఇవ్వాల్సింది పోయి మీడియా ప్రతినిధులపై అహంకారపూరితమైన వ్యాఖ్యలు సమంజసం కాదని, బాధ్యత గల ప్రజా ప్రతినిధి గా ఉండి ఈ విధముగా మాట్లాడటం దారుణమని, దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని భవిష్యత్తులో మరొకసారి ఇటువంటి సంఘటన పునరావృతమైతే జర్నలిస్టుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరిస్తూ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పసగడుగుల రాంబాబు, ప్రభాకర్, ధర్మరాజు, రియాజ్, అచ్చారావు, లోవరాజు ప్రింట్ మీడియా ప్రతినిధులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అన్ని శాఖల అధికారులుతో ఎమ్మెల్యే సమావేశం



అక్షర విజేత.. అచ్చుతాపురం

అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం, అచ్యుతాపురం మండలం... ఎస్ కే ఆర్ ఫంక్షన్ హాల్లో..ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ని నియోజవర్గంలో ఉన్న అన్ని శాఖల అధికారులు ఆయనని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే నియోజవర్గంలో ఉన్న ఎమ్మార్వో ఎంపీడీవో సెక్రటరీలు వీఆర్వోలు...అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలి నియోజవర్గం గ్రామాల్లో డ్రైనేజ్ కాలువలు పారిశుద్ధి పనులపై తడి పొడి చెత్త పై గ్రామాల్లో అవగాహన పెంచాలి..అభివృద్ధికి అధికారులందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎమ్మార్వోలు విఆర్వోలు నాయకులు తదిరులు పాల్గొన్నారుఅన్ని శాఖలపై సమగ్ర నివేదిక అందించాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కోరారు.మీకు ఏ సమస్య వచ్చినా అది నాకు తెలియజేస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే తెలిపారు.

## వర్ధమాన్ కంపెనీ వారు పూడి మడక హైస్కూల్ కి విరాళం.




అక్షర విజేత.. అచ్చుతాపురం

అచ్చుతాపురం సెజ్ లో ఉన్న వర్ధమాన్ కంపెనీ యాజమాన్యం ప్రతి వార్షికోత్సవానికి సీ యస్ ఆర్ పండ్స్ ఒక స్కూల్ కి ఖర్చు పెడుతున్న భాగంలో ఈ రోజు 11వ వార్షికోత్సవ సందర్భంగా పూడిమడక హై స్కూల్ కి సుమారుగా 20 లక్షల రూపాయలతో సైన్స్ లాబటరీ, డైనింగ్ టేబుల్స్, మరియు స్కూల్ బంచిలు విరాళంగా ఇవ్వడం జరిగింది,

కంపెనీ ఎంప్లాయిస్ తో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమములో వర్ధమన్ కంపెనీ ఎండి సంజీవ్ నరుల్లా, డైరెక్టర్ నిరాజ్ హెబట్, రావు, రాకేష్ మరియు యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి ప్రజల సొమ్మును దోచుకుని ప్యాలస్ లు కట్టుకున్నాడు యనమల రామకృష్ణుడు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు.





అక్షర విజేత కోటనందూరు.

ఆంధ్రప్రదేశ్లో దోపిడీ వ్యవస్థను సృష్టించింది జగన్మోహన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు శాసనమండలి తెలుగుదేశం పక్ష నేత యనమల రామకృష్ణుడు అన్నారు. కాకినాడ జిల్లా కోటనందూరు మండలం, జగన్నాధపురం గ్రామంలో తుని శాసనసభ్యులుగా ఎన్నికైన యనమల దివ్య అభినందన సభ జరిగింది. గ్రామ ప్రజలు దివ్య కు ఘన స్వాగతం పలికి దుర్గాదేవి ఆలయంలో, స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ యర్ర సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామకృష్ణుడు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు తమ ప్రాంతానికి, ప్రజలకు సర్వీస్ చేసి ప్రజల మన్ననలు పొందితే మరల నాయకుడిగా ఎన్నుకుంటారని, మోసం చేసినవాడు ఎన్నటికీ గెలవడని అన్నారు. ప్రజలకు నాయకుడు సన్నిహితంగా ఉంటే అలాగే నాయకుడుతో ప్రజలు సన్నిహితంగా ఉంటారని, అటువంటి నాయకుడిని మరలా గెలిపించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రంలో దోపిడీ వ్యవస్థను సృష్టించి ఆ దోపిడీలో మనల్ని భాగస్వామి చేశాడని, ఇసుక, మైన్స్, ఎక్సైజ్ ద్వారా రాష్ట్రానికి రావలసిన సంపద ప్రైవేటు వ్యక్తులు చేతుల్లోనికి పోయిందని అన్నారు. రాక్షస ప్రభుత్వం నుండి రామరాజ్యాన్ని తీసుకురావడానికి మీరందరూ సహకరించారన్నారు. బాధ్యత కలిగి తుని నియోజకవర్గాన్ని కి మనం చేసిన అభివృద్ధి ప్రజల్లో ఉంది కాబట్టి ఈరోజుకి అభిమానిస్తున్నారనీ అన్నారు. రాబోయే 2029 ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాలని, యువతకు సరైన ప్రాతినిధ్యం కల్పించి రైతు, మహిళా, ఎస్సీ, సమస్యలు పరిష్కరించాలన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజల సొమ్మును దోచుకుని ప్యాలస్ లు కట్టుకున్నారని, తప్పు చేసిన వాడు తప్పించుకోలేదని, దోపిడీ చేసిన డబ్బులు, భూములను అవసరమైతే ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చి పేద ప్రజలకు చేరువ చేస్తామని అన్నారు.ఎమ్మెల్యే దివ్య మాట్లాడుతూ తుని నియోజకవర్గాన్ని అభివృద్ధి సంక్షేమం నడిపించి తుని నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తానని అందుకు మీ అందరి సహకారం కావాలని తెలియజేస్తూ, నన్ను గెలిపించిన మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే దివ్య ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, మండల పార్టీ ప్రెసిడెంట్ గాడి రాజబాబు,లోవ దేవస్థానం చైర్మన్ గొర్లి అచ్చియ్యనాయుడు యనమల రాజేష్ ,సుర్ల లోవరాజు, మోటుకూరు వెంకటేష్, చింతమనీడి అబ్బాయి, పెంటకోట భాస్కర్ సత్యనారాయణ, మాతిరెడ్డి భాస్కరరావు, దంతులూరి చిరంజీవి రాజు, అంకంరెడ్డి రమేష్, గుడివాడ అప్పలనాయుడు మాస్టారు, మాతిరెడ్డి బాబులు, వాసం నాగేశ్వరరావు, బయలుపూడి శ్రీరామ్ మూర్తి ,వెలగా వెంకట కృష్ణారావు,మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బోడపాటి సత్యనారాయణ తెలుగు మహిళా నాయకురాలు గంటా అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు:ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్



అక్షరవిజేత కోదాడ

మెగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టి రైతులు అధిక లాభాలు సాధించాలని కోదాడ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్ అన్నారు.మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి మండల పరిధిలోని లక్కవరం గ్రామ శివారులోని ఎస్.కె నాజర్ సుమారు 10ఎకరాల 20కుంటలు వ్యవసాయ భూమిలో గురువారం ఆయన ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటిన నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు.అదనపు ఆదాయాన్ని పొందేందుకు అంతర పంటలుగా కోకో పంట,నాటు కోళ్లు,సీడ్ ఫామ్,కూరగాయలు,బంతి,మిర్చి,కందులు,పత్తి,పెసర,వేరుశనగ,బొప్పాయి రకరకాల పంటలు సాగు చేసుకోవచ్చని సూచించారు.పశుగ్రాసం పెంచుకొని పాడి గేదెలు,గొర్రెలు,మేకలు పెంపకం చేపట్టాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఆయిల్ ఫామ్ రైతులకు బిందు సేద్యం రాయితీపై లభిస్తుందని బ్యాంకు రుణాలు అందిస్తామని,ఎరువులు,అంతర్ పంటల యజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక ఎకరాకు సంవత్సరానికి రూ.4,200 చొప్పున 4 సంవత్సరాలు రాయితీ ఇస్తుంది.మొదటి నాలుగు సంవత్సరాలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రోత్సాహకం అందజేస్తుందని తెలిపారు.పంటకు 3వ సంవత్సరం పూర్తి అయిన తర్వాత రైతులకు 4వ సంవత్సరంలో ఎకరాకు రూ.60 వేల ఆదాయం,5వ సంవత్సరంలో రూ.ఒక లక్ష ఆదాయం,ఆ తర్వాత సంవత్సరం నుంచి ఎకరాకు నికరంగా లక్షన్నర ఆదాయం వస్తుందని,90% సబ్సిడీతో డ్రిప్పు లభిస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఆసక్తి గల రైతులు ఫీల్డ్ ఆఫీసర్ వెంకటేష్ 8187897058ను సంప్రదించగలరని వారు పేర్కొన్నారు.ఇట్టి పంటకు కూలి ఖర్చులు తక్కువ,కోతుల బెడద ఉండదని వారు తెలిపారు.ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు,ప్రభుత్వం కేటాయించిన కంపెనీ వారే విక్రయిస్తారని వారు పేర్కొన్నారు.అనంతరం రైతులకు రైతు డైరీ ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ ఉద్యానవన అధికారి రవి నాయక్,కోదాడ డివిజన్ పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ అధికారి వెంకటేష్,మండల ఫీల్డ్ అసిస్టెంట్ మట్టపల్లి నరేష్,గ్రామ పెద్దలు బుర్రా పుల్లారెడ్డి,బుర్రా నరసింహారెడ్డి,కబీర్ సాహెబ్,బాబునాయక్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# శివ పంచాక్షరి జప యజ్ఞంలో జన సందోహం.....





అక్షరవిజేత,సంగారెడ్డి :

సదాశివపేట వీరశైవ సమాజం చౌకీమట్టం శ్రీ కాశి జ్ఞాన సింహాసనాదీశ్వర 1008 జగద్గురువులు డాక్టర్ చంద్రశేఖరశివాచార్య మహాస్వామి సాన్నిధ్యమున నిర్వహించబడుతున్న సామూహిక ఇష్ట లింగార్చన మరియు శివ పంచాక్షరి మహా మంత్ర కోటి జపయజ్ఞం ప్రవచన అమృత కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు ఉదయము ఇష్ట లింగార్చనలు మరియు జప యజ్ఞం సాయంకాలము ప్రవచన కార్యక్రమంలో రోజురోజుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారు.సాయంకాలము ప్రవచన కార్యక్రమంలో ష.బ్ర 108 శ్రీ సోమలింగ శివాచార్య మహాస్వామి వారు ధార్మిక సందేశం లో భాగంగా ఓం నమశ్శివాయ అనే



పంచాక్షరి మంత్రము ఎంతో గొప్పదని ఒకమారు పలికిన యముడు దరిచేరోడు, మనశ్శాంతి ఆధ్యాత్మిక చింతన అన్ని కలుగుతాయని వారు అన్నారు. ప్రవచన కర్తగా పాల్గొన్న డాక్టర్ మహంతయ్య స్వామి వీరశైవ ధర్మం ఎంతో గొప్పదని అందులో ఇష్ట లింగం ధారణ గొప్ప అవకాశం అని సందేశాన్ని అందించారు. మరో వక్త నల్ల బసవరాజ్ మాట్లాడుతూ ప్రతి మనిషికి దైవచింతన అవసరమని జపత పాలు ఎంతో ముక్తిని అందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యక్షులు చీలా మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం మరియు కార్యవర్గ సభ్యులు కార్యక్రమానికి విచ్చేసినటువంటి శివాచార్య మహా స్వాములను మరియు భక్తులను జగద్గురువు సమక్షంలో సన్మానం చేయడం జరిగింది. సమాజంలో భక్తిని మరింత పెంపొందించేందుకు ఇలాంటి ఆధ్యాత్మిక మైనటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అవసరమని భక్తులు కార్యక్రమ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.

## ఉపాధ్యాయులు సమస్యలను సాధించడంలో పిఆర్ టీ యు సంఘం ఎంతో కృషి చెసింది

-పీఆర్టీయూ జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి సామల మహేందర్ రెడ్డి



**అక్షర విజేత షాబాద్ :** ఉపాధ్యాయులు సమస్యలను సాధించడంలో పీఆర్టీయూ సంఘం ఎంతో కృషిచేసిందని పీఆర్టీయూ జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి సామల మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం షాబాద్ మండల పరిధిలోని షాబాద్ బాలుర, పోతుగల్, పాఠశాలలో ఉధ్యాయులతో కలిసి 2024 సభ్యత్వ నమోదు వారోత్సవాలు నిర్వహించారు. అనంతరంఉపాధ్యాయులకు పీఆర్జీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో పదోన్నతులు బదిలీల జీవో తెచ్చి పెద్ద ఎత్తున పదోన్నతులు,బదిలీలు జరిపించిన సంఘం మన పీఆర్టీయూ అని గుర్తు చేశారు. ఉపాద్యాయులు పెద్దసంఖ్యలో విధిగా పీ ఆర్ టి యూ లో సభ్యత్వం తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పీఆర్ టి యూ ప్రదాన కార్యదర్శి క్రిష్ట, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నర్సింహులు.గండి పేట మండల ప్రదాన కార్యదర్శి నర్శింహులు శేరి లింగంపల్లి మండల ప్రదాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఉపాద్యాయులు అశోక్ రెడ్డి,కరుణాకర్ రెడి, రాజ్ పాల్ సింగ్. గోవింద్ తదితరులున్నారు.

## సింగరేణిలో ఉద్యోగం పొందడం చాలా అదృష్టం

- క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి
- ఏజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కె.శ్రీనివాసరావు



**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కార్పొరేట్ ఏరియాలోని వివిధ డిపార్ట్మెంట్స్ నందు పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకం కోసం గురువారం ఏజిఎం (పర్సనల్) వెల్ఫేర్ కె.శ్రీనివాసరావు ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు.

ఈ సందర్భముగా కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సిఎండి ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకములో భాగముగా ఇద్దరికీ (పసుపులేటి సాయి సౌమ్య, గుజ్జరి హరీష్ లకు) నియామక పత్రాలు అందచేశామని తెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అధృష్టం అని నీతి నిజాయితీ క్రమశిక్షణ నిబద్ధతతో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. విధ్యా అర్హతల ప్రకారం అంతర్గతముగా కూడా చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న డిపెండెంట్లు మాట్లాడుతూ నియామకములో భాగముగా ఉద్యోగం పొందినందుకు సింగరేణి సిఎండి ఎన్.బలరామ్, డైరక్టర్(పా)ఎన్ వికే.శ్రీనివాస్ కి ఉత్తర్వులు అందచేసిన ఏ.జి.ఎం (పర్సనల్) కె.శ్రీనివాస్ రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమములో గుర్తింపు సంఘ నాయకులు రమణమూర్తి, ఐ ఎన్ టి యు సి నుండి పీతాంబరం, డివైపిఎంలు సుశీల్ కుమార్, కిరణ్ కుమార్, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, సీనియర్ అసిస్టెంట్ లు శ్యామ్ కిరణ్, సాయి స్వప్నీల్, సింధు శ్రీ పాల్గొన్నారు.



# రైతులకు వరం రుణమాఫీ పథకం - జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్




**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** రుణమాఫీ డబ్బులతో రైతులు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు రుణమాఫీ పథకం జిల్లాలో అమలుపై అన్ని బ్యాంకుల అధికారులతో గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో లక్ష రూపాయలు లోపు రుణాల మాఫీ క్రింద 28018 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. గుర్తించిన లబ్ధిదారులందరికీ తమ బ్యాంక్ అకౌంట్లో రుణమాఫీ డబ్బులు జమవుతాయని ఆయన తెలిపారు. అన్ని బ్యాంకుల అధికారులు రుణమాఫీ డబ్బులను రైతులకు అందించాలని మరే ఇతర రుణములకు ఈ డబ్బులను నిలుపదల చేయరాదని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రైతులు రుణమాఫీ పథకం డబ్బులను ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రుణమాఫీ పథకం కింద భూమి కలిగి ఉన్న రైతు ప్రతి కుటుంబానికి రెండు లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. 12-12-2018వ తేదీన లేదా ఆ తర్వాత మంజూరు అయినా లేక రెన్యువల్ అయినా రుణాలకు మరియు 09-12-2023 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా లక్ష రూపాయల లోపు రుణాలు అన్నీ మాఫీ అవుతాయని తెలిపారు. పంట రుణమాఫీ పథకం గురించి సందేహాలు ఇబ్బందుల పరిష్కారానికి పరిష్కార విభాగము ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు తమ ఇబ్బందులను ఈ పరిష్కార విభాగంలో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దీనిలో భాగంగా హెల్ప్ డెస్క్ నెంబర్లను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. రాజేశ్వర్ జూనియర్ అసిస్టెంట్ 7416442798, అశోక్ కుమార్ వ్యవసాయ అధికారి 9550226672 సంప్రదించి రైతులు వారి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి మరియు అన్ని బ్యాంకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు ఆర్థిక చేయూతనందించడం ప్రభుత్వం భాద్యత

- కళ్యాణలక్ష్మి పథకం ఆడపిల్లల జీవితాలకు భరోసా
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- 160 మంది లబ్దిదారులకు 1.60కోట్ల విలువగల చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే



**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** పేద కుటుంబాలకు పేదింటి ఆడపిల్లల భవిష్యత్తుకు కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకం భరోసా అని ఆడపిల్లల తల్లిదండ్రులకు ఈ పథకం మనోధైర్యాన్ని కల్పిస్తుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కల్యాణ లక్ష్మి షాదీ ముభారక్ పథకం క్రింది కొత్తగూడెం మున్సిపాలిటీ చుంచుపల్లి లక్ష్మీదేవిపల్లి సుజాతనగర్ మండలాల్లో ఎంపికైన 160 లబ్దిదారులకు రూ.1,60,18,560ల విలువగల చెక్కులను గురువారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన కార్యక్రమంలో అందించారు. ఈ సందర్బంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ ఆడబిడ్డలకు వివాహాలు చేయలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఒకింత ఆసరాగా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం ఈ పథకానికి అర్హులైన వారికి కూడా తులం బంగారం అందించేవిదంగా చర్యలు చేపట్టాలని కోరారు. సంబంధిత అధికారులు దరఖాస్తుల లోటుపాట్లు సరిచేసి అందరికి పథకం అమలయ్యే విదంగా చొరవ తీసుకోవాలని సూచించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో 46మంది లబ్దిదారులకు, కొత్తగూడెం మండలంలో 76 మందికి, చుంచుపల్లి మండలంలో 30 మందికి, సుజాతనగర్ మండలంలో 8 మందికి ఈ పథకం మంజూరైనట్లు తెలిపారు. ప్రతి పేద కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చర్మన్, సీపీఐ జిల్లా కార్యదర్శి చుంచుపల్లి తహసిల్దార్ కృష్ణ,

కొత్తగూడెం తాసిల్దార్ దొడ్డ పుల్లయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, సుజాతనగర్ ఎంపీపీ పద్మావతి, చుంచుపల్లి మండల ఎంపీపీ శాంతి, లక్ష్మీదేవిపల్లి మండలం ఎంపీపీ సోనీ,స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ ధర్మారాజు, వార్డు కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీతో హర్షాతిరేకాలు తాండూర్ నియోజకవర్గం లో నిర్వహించిన సంబరాల్లో రైతులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన రైతులు



**అక్షర విజేత, తాండూరు:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ. రెండు లక్షల లోపు పంట రుణాలు మాఫీ చేసేందుకు శ్రీకారం చుట్టి గురువారం లక్ష లోపు పంట రుణాలు మాఫీ చేయడంతో వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో రైతులు సంబరాల్లో పాల్గొన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం లోని యాలాల, పెద్దేముల్, తాండూరు, బషీరాబాద్ మండల కేంద్రాల్లో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పర్యటించి సంబరాల్లో రైతులతో కలిసి పాల్గొన్నారు.

రెండు లక్షల రుణమాఫీ ప్రక్రియలో భాగంగా మొదటి విడతగా ఒక లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసిన సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా రైతుల (లబ్ధిదారుల) తో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. తాండూరు మున్సిపల్ పరిధిలో అంబేద్కర్ కూడలి (బస్టాండ్) దగ్గర ముఖ్యమంత్రి చిత్రపటానికి నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. యాలాల్ మండల కేంద్రంలోని రైతు వేదిక..బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదిక..తాండూర్ మండలంలోని అంతారం, పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన రైతు సంబరాల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, నాయకులు, పాల్గొన్నారు.

### సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే

: వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం

యలాల్ మండలంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీ సందర్భంగా గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం రైతు సంబురాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్థానిక నాయకులు, రైతుల తో కలిసి పాలాభిషేకం చేశారు.

## రైతాంగం సగర్వంగా సంతోషపడే రోజు తెచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోకు క్షిరాభి షేకం



**అక్షర విజేత నర్సింహులపేట**

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక %ణతీ%.అంబెద్కర్ సెంటర్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డోర్నకల్ శాసన సభ్యులు %ణతీ% రాంచందర్ నాయక్ ఫోటోలకు క్షిరాభి షేకం చేశారు అనంతరం మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ మాట్లాడుతూ ప్రతి రైతు కండ్లలో ఆనందం చూడడమే కాంగ్రేస్ పార్టీ ద్యేయం అని.అందుకోసం దేశంలో ఎక్కడ లేని విధంగా మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 31000వేల కోట్లురూపాయలు రైతులకు ఋణమాఫీ చేసి వారి యొక్క ఖాతా లో జమ చేయడం జరిగింది అని ఇది కాంగ్రేస్ పార్టీ విశ్వాస నియతకు నిబద్దతకు నిదర్శనం అని పేరుకొన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి. బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ మండల పార్టీ కార్యదర్శి శేరి రామకృష్ణ మైనార్టీ సెల్ అధ్యక్షులు మైబూబ్ ఖాన్ %ూ%సెల్ అధ్యక్షలు భానోత్ దశ్రు యూత్ కాంగ్రేస్ అధ్యక్షలు చిర్ర సతీష్ తోట సురేష్ నర్సింహుల పేట గ్రామ పార్టీ అధ్యక్షులు కదుదుల రామకృష్ణ పోలేపెల్లి రజినీకాంత్ అలవాల శ్రీను గౌని యాదగిరి %వీణ% మున్వార్ గుండాల బిక్షం పెద్దమాముల యాకయ్య ఎరానగి వెంకన్న దోమల యాదగిరి రేఖ అనిల్ దూరు యాకయ్య మరియు కాంగ్రేస్ కార్యకర్తలు పాల్గొన్నారు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం జూలై 19,2024

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎనుముల రేవంత్ రెడ్డి సర్కార్.రెండు లక్షల రుణమాఫీ అమలు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ సంబరాలు



అక్షర విజేత పెబ్బేర్

పెబ్బేరుమండల కేంద్రంలో ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆదేశానుసారం జెడ్పిటిసి రాజేంద్ర కుమార్ యాదవ్ పెబ్బేర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట రాములు ఆధ్వర్యంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్

కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి కౌన్సిలర్ ఎల్ల స్వామి మాజీ వార్డ్ నెంబర్ శివ సాయి కౌన్సిలర్ అక్కమ్మ కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాను ప్రకాష్ రెడ్డిగురువారం రోజున యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం దయాకర్ రెడ్డి కొ అధ్యక్షతన, గ్రామ శాఖ అధ్యక్షులు పర్యవేక్షణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీని అమలు చేసినందుకు గాను రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రానికి పాలాభిషేకం చేసి, బాణసంచా కాల్చి, స్విట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, రంజిత్ ధూపం సర్వే సర్.మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటిసిలు, అన్ని గ్రామల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గోనడం జరిగింది.

## శివంపేట రైతు వేదిక లో రుణమాఫీ సంబరాలు!
## సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త ఆధ్వర్యంలో !!



అక్షర విజేత ,శివంపేట.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో చెప్పినట్టుగానే రైతులకు రెండు లక్షల రూపాయల రుణాలు మాఫీ చేసింది అని సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా అన్నారు,శివ్వంపేట మండల కేంద్రంలో గురువారం రైతు వేదిక వద్ద మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రుణమాఫీ,లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు వీక్షించారు,అనంతరం భారీ ర్యాలీతో చౌరస్తా పైన రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, అనంతరం రైతులు నాయకులు మాట్లాడుతూ ఆనంద వ్యక్తం చేశారు,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం తెలిపారు,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం,ప్యాక్స్ చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి,జంగం వెంకటేష్,వారాల గణేష్,గంగాధర్, వేణుగోపాల్ రెడ్డి,తాటి నరసింహ గౌడ్,బసంపల్లి శ్రీనివాస్,కోడకంచి శ్రీనివాస్,ఒరే మల్లేష్,కామలయ గారి వెంకటేష్, గౌరి శంకర్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్, కాముని నాగేష్,నరేందర్, వ్యవసాయ శాఖ అధికారులు,మండల అధికారులు,మండలంలోని వివిధ గ్రామాల రైతులు,పివిన్జి యువసేన సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు,



## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రామచంద్రనాయక్
### - డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్

అక్షర విజేత మరిపెడ:-

అన్నదాతలను ఆర్థికంగా స్థిరపరచడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అన్నారు.గురువారం మండలంలోని గిరిపురం రైతు వేదికలో రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్ లో సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతన్నలకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్నారని తెలిపారు.ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీతో సిఎం రేవంత్ రైతు పక్షపాతిగా చరిత్రలో నిలిచారని కొనియాడారు.రైతు రుణమాఫీ చేయడంతో కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు పూర్తయ్యాయని గుర్తుచేశారు.మొదట లక్ష లోపు రుణం గల్గిన రైతులకు రుణమాఫీ చేస్తున్నారని,ఆగష్టు నెలలో రెండు లక్షల రుణం ఉన్న రైతులకు రుణమాఫీ చేయనున్నట్లు పేర్కొన్నారు.మొదటగా మండలంలో రెండు వేల ఐదు వందల పదమూడు మంది రైతులకు రుణమాఫీ చేస్తున్నారని వివరించారు.రైతును సాగు వైపు మళ్లించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్,విసారపు శ్రీపాల్



రెడ్డి,అలువాల ఉపేందర్,తాజుద్దీన్,కొంపెల్లి సురేందర్ రెడ్డి,కోట వెంకట రెడ్డి, తహసీల్దార్ సైదులు,మండల ప్రత్యేకాధికారి కృష్ణమూర్తి,మండల వ్యవసాయాధికారి వీరా సింగ్, ఐలమల్లు,గడ్డం వెంకట రెడ్డి,మద్దోజు వెంకన్న ,విజయ్,జోగిరెడ్డి,సైదమ్మ,జావేద్,పలువురు రైతులు పాల్గొన్నారు.

# నా ఉద్యోగం నా ఇష్టం

అక్షర విజేత పరిగి జులై18

వికారాబాద్ జిల్లా దోమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,డ్యూటీ చేయాల్సిన డాక్టర్స్, నర్స్ ఒక్కరు కూడా టైం కు రావడం లేదు, ఒక్కోసారి కాన్పుకు వొచ్చిన మహిళలు కూడా డాక్టర్స్ లేకపోవడంతో వైద్యం అందక తిరుగు మొకం పట్టాల్సి వస్తుంది. ఈ విదంగా చేయడం ఇదేమి కొత్త కాదు. గురువారం ఉదయం పదిన్నార దాటినా వైద్యులు ఆసుపత్రికి రాక పోవడం విడ్డురంగా ఉంది అని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఆసుపత్రి డాక్టర్ వివరణదోమ ఆసుపత్రి డాక్టర్ రజిత ని వివరణ కోరగా హాస్పిటల్ సిబ్బంది కి ట్రాన్ఫర్స్ ఉండడం వలన టైం కి రాలేక పోతున్నాం.




## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలి
### ఎస్సై జి. అనిల్ కుమార్ రెడ్డి



అక్షర విజేత మోర్తాడ్ : నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన కృష్ణవేణి విద్యాలయంలో మోర్తాడ్ మండల ఎస్సై జి,అనిల్ కుమార్ రెడ్డి, పోలీస్ బృందం ఆధ్వర్యంలో వాహనాల చట్టంపై,ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వాహనాల చట్టంపై, కఠినమైన ట్రాఫిక్ నిబంధనలపై ఎస్సై జి. అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. బైక్ పై గానీ, ఎలక్ట్రానిక్ స్కూటీలపై, నాలుగు చక్రాల వానాలపై ప్రయాణించే వాహనదారులు, తప్పనిసరిగా లైసెన్సు, సరి అయిన వాహనాలకాగితాలు, ఇన్సూరెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇటీవల మైనర్ బాలురు,బాలికలు, విద్యార్థిని, విద్యార్థులు, మైనార్టీ తీరని యువతి, యువకులు, సైతం వాహనాలను నడిపించి ప్రమాదాలకు గురవుతున్నారని ఎస్సై అన్నారు. మైనార్టీ నిండినవారు సైతం బైకులపై వెళ్లే, కారులపై వెళ్లే వాహనదారులు సైతం లైసెన్సులు, సరైన బైక్ కాగితాలు, ఇన్సూరెన్స్ , హెల్మెట్ అన్ని సరిగా దగ్గర ఉంచుకొని, హెల్మెట్ ధరించి బైక్ వాహనదారులు నడపాలని సూచించారు కార్లపై వెళ్లే వాన దారులు సైతం ట్రాఫిక్ నిబంధనలు, ప్రభుత్వం అమలు చేసిన నిబంధనలు పాటిస్తూ, కారులలోవెళ్లే వారు బెల్టులు తప్పనిసరిగా ధరించాలని, అధిక స్పీడు తో వెళ్ళవద్దని ఎస్ఐ సూచించారు. దేశవ్యాప్తంగా ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కఠినాతి కఠినమైన చట్టాలను త్వరలోనే అమలు చేయనున్నారని ఎస్సై తెలిపారు.బైక్ పై వెళ్లేవారు, కార్లలో వెళ్లేవారు తమ కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా నడుపుతూ, ఇంటికి క్షేమంగా చేరాలని ఎస్సై కోరారు. సరైన కాగితాలు లేకుండా, హెల్మెట్లు ధరించకుండా, బైక్ పై, కార్లలో వెళ్లేవారు ప్రభుత్వ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడిపాలని, లేనియెడల ప్రభుత్వ నిబంధనల మేరకు జరిమానాలు విధించాల్సి వస్తుందని, అంతే కాకుండా రెండు మూడుసార్లు వాహనదారులకు జరిమానాలు విధించిన, మారకపోతే చట్ట నిబంధనల మేరకు వాహనాలను సీజ్ చేయవలసి వలసి వస్తుందని ఎస్సై తెలిపారు. అంతేకాకుండా అధిక స్పీడుతో వెళ్లిన, ప్రభుత్వ నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు, పాటించకుండా ఇష్ట రాజ్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి, ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, ఎందరో వికలాంగులు అవుతున్నారని, ఇది వారి కుటుంబ సభ్యులకు తీర్చలేని నష్టం వాటిల్లుతుందని, తమ కుటుంబ పరిస్థితులను, కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురికాకుండా క్షేమంగా ఇంటికి చేరేలా వాహనా దారులు ట్రాఫిక్ నిబంధనలు ప్రభుత్వాన్నిబంధనలు పాటిస్తూ పోలీసులకు, ఆర్టిఏ అధికారులకు సహకరించాలని మోర్తాడ్ ఎస్సై జి. అనిల్ కుమార్ రెడ్డి కోరారు. అంతే కాకుండా విద్యార్థినిల, యువతుల, మహిళల సంక్షేమానికై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి సంరక్షణకై ఎన్నో కఠినమైన చట్టాలను అమలు చేసిందని, ఇటీవల మైనార్టీలు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవుతూ, తమ కుటుంబ సభ్యులకు ఆందోళన పరిస్థితులు కల్పిస్తున్నారని, అధికంగా తమ తల్లిదండ్రులకు నష్టపరుస్తున్నారని, వయస్సు నిండ ని వారు వాహనాలను నడపవద్దని ఎస్సై. సూచించారు. వాహనాలు నడిపేప్రతి ఒకరు ట్రాఫిక్ నిబంధనలు, వాహనాల నిబంధనలను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరైనా పోకిరిలు గాని, ఇతరత్రా వ్యక్తులు గాని విద్యార్థినిలను, యువతులను, మహిళలను వేధిస్తే, వెంటబడి సతాయిస్తే వెంటనే 100కు కాల్ చేయాలని, పోలీసులు వచ్చి పోకిరిలను, వేధించే వారిని క్షణాల్లో పోలీసులు వచ్చి వారిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తారని, మహిళల రక్షణకు కృషి చేస్తారని ఎస్సై. పేర్కొన్నారు. మహిళల, యువతుల, విద్యార్థినిల,రక్షణకై అన్ని గ్రామాలలో, సి టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సి. టీం లలో ఒక పోలీస్ కానిస్టేబుల్, అంగన్వాడి టీచర్, స్థానిక కార్యదర్శి, మండల అధికారి, పలు శాఖల అధికారులతో మహిళల రక్షణకై సి. టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా మహిళలలు గాని, యువతులను గాని, విద్యార్థినిలను వేధిస్తే వెంటనే 100 కాల్ కు ఫోన్ చేస్తే, పోలీసులతోపాటు సి. టీం వచ్చి కాపాడుతుందన్నారు. మహిళల రక్షణకై చేపట్టిన చట్టాలను సైతం ఉపయోగించుకోవాలని ఎస్సై జి.అనిల్ కుమార్ రెడ్డి కోరారు. ఈ అవగాహన సదస్సులో కృష్ణవేణి విద్యాలయ ప్రిన్సిపల్, జాబ్రి, మహిళా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులబృందం, మోర్తాడ్ మండల ఏ.ఎస్.ఐ, హెడ్ కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హెూంగార్డులు, విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష రుణ మాఫి తో రైతులకు ఎంతో మేలు మాజి ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆనందంతో రేవంత్ రెడ్డి ఫోటోకి పాలాభిషేకం

**ఆరు గ్యారంటీల హామీ లో భాగంగా విడతల వారిగా 2 లక్షల ఋణ మాఫి**

**తెలంగాణ రాష్ట్రం లో ఒకేసారి 7 వేల కోట్ల ఋణమాఫి పై హర్షం వ్యక్తం**

**రైతు వేదికల్లో రుణ మాఫీ దృశాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తిలకించిన రైతులు**



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
ఆరు గ్యారంటీలలో భాగంగా ఇచ్చిన హామీలను విడతల వారిగా రాష్ట్ర సర్కారు నెరవేర్చుతున్నదని మాజి ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డికి కృత్ఙత సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మందన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఒకేసారి 7 వేల కోట్ల రూపాయలు రుణ మాఫి చేసిన ఘనత రేవంత్ రెడ్డి సర్కారుదని కొనియాడారు. లక్ష వరకు ఉన్నా ఋణాన్ని రేవంత్ రెడ్డి సర్కారు మాఫి చెసిందని హర్షం వ్యక్తం చేశారు. యావత్ భారత దేశం ఆశ్చర్యపడెవిదంగా రుణ మాఫీ చెయ్యడం రేవంత్ రెడ్డి కె చెందిందని కొనియాడారు. దీనివల్ల రైతులకు ఎంతో మేలు జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురుకొంటున్న రైతుల రుణ మాఫీ కి ప్రాధాన్యత ఇవ్వడం యావత్ తెలంగాణకే గర్వకారణం అని అన్నారు. అనంతరం నర్సాపూర్ లొ గురువారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రుణ మాఫీ చేయుటకు మొత్తం ప్రభుత్వ యంత్రాంగం ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు రాత్రింభవళ్ళు కష్టపడి విధివిధానాలు తయారు చేసి రుణమాఫీ చెయ్యడం కొరకు పనిచేశారని పొగిడారు. కాంగ్రెస్ పార్టీ కార్య కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసే పనులను, అభివృద్ధి ని, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలల్లోకి తీలుకెల్లాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధిలోని అన్నిరైతు వేదికల్లో రుణ మాఫీ దృశాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తిలకించేందుకు వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లొ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రుల, అధికారులతొ కలిసి రైతుల తొ మాట్లాడి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతుకు రేవంత్ రెడ్డికి రుణ మాఫీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు సుహాసిని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజాత సత్యం, మాజి జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త ఆయా మండలాల అధ్యక్షులు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పిట్లం మండల కేంద్రంలో నీ రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



అక్షర విజేత పిట్లం
జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మహ్మద్ నగర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ సంబురాల్లో రైతులతో కలిసి పాల్గొన్నారు.రుణమాఫీ ద్వారా రైతులను రుణ విముక్తులను చేస్తున్న శుభ సందర్బంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాలాభిషేకం చేశారు.జుక్కల్ నియోజకవర్గ రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కృతజ్ఞతలు తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్నదని ఇది ప్రజా ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు.ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన పార్టీగా కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలుస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.రైతులను బ్యాంకుల చుట్టూ తిప్పి ఇబ్బందులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగష్టు 15 లోగా రుణమాఫీ చేస్తామని రైతులకు భరోసా ఇవ్వగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేసీఆర్ ఇది అసాధమ్యని ఎద్దేవా చేశారని, ఆ పార్టీ నాయకుడు హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తే ఏకంగా తాను రాజీనామా చేస్తానని సవాలు విసిరుతూ ప్రగల్భాలు పలికాడని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో అప్పుల పాలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రానికి ఆర్థిక భారమైనా కూడా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తూ ప్రజా ప్రభుత్వం అన్నం పెట్టే అన్నదాతల రుణం తీర్చుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్న మోహన్ రెడ్డి రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంబిగా హనుమాన్లు పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ప్రచార కమిటీ చైర్మన్ బొడ్ల రాజు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీతో షాబాద్ లో సంబరాలు

**-కాంగ్రెస్ హయాంలో రైతులకు పెద్దపీట**

**హస్తం రైతన్న నేస్తం**

**-పాల్గొన్న టీపీసీ సి ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**



అక్షర విజేత షాబాద్:
రైతు రుణమాఫీతో షాబాద్ లో సంబరాలు. కాంగ్రెస్ హయాంలో రైతులకు పెద్దపీట. హస్తం రైతన్న నేస్తం. సంబరాల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డిఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ. మాట్లాడుతూబీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అమలు చేస్తామని రాష్ట్ర ప్రజలకు మాటిచ్చిందని ఇచ్చిన హామీలలో భాగంగా రైతుల రుణాలను ఏకకాలంలో మాఫీ చేసి రైతులకు అండగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఏకకాలంలో రూపాయలు రెండు లక్షలు మాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందని, రైతులు రాష్ట్రంలో రారాజులుగా



వ్యవసాయానికి అండగా రుణమాఫీ ఉపయోగపడిందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని 11 కోట్లకు పైచిలుకు రైతులు నేడు ఎంతో ఆనందంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీకి రైతుల అండదండలు ఉన్నాయని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు మరిన్ని అవసరమైన సౌకర్యాలను అందించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. నేడు ఏ రైతును చూసిన తమ పొలాలలో హస్తం జెండాను ఎగరవేసి మరి సంబరాలు చేసుకుంటున్నారని ఇది తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వకారణమని రైతుల పట్ల కన్నీరు పోయి ఆనందభాష్పాలలో సంబరాలు చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా షాబాద్ చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలిగంటి మధుసూదన్ రెడ్డి పాలాభిషేకం చేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ జనార్దన్ రెడ్డి ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య అశోక్ శేఖర్ మహేందర్ గౌడ్, జంగయ్య వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు తదితరులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ జనార్దన్ రెడ్డి ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య అశోక్ శేఖర్ మహేందర్ గౌడ్, జంగయ్య వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు..

# రక్షణ, ప్రమాదాల నివారణ బావులలో వర్షకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**-మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం-**



అక్షర విజేత రామకృష్ణాపూర్
మందమర్రి జీఎం ఆఫీస్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రక్షణ, ప్రమాదాల నివారణ బావులలో వర్షకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ప్రాజెక్ట్ ఆఫీసర్,లు ఏజెంట్లు, మేనేజర్లు, ఫిట్స్ ఇంజనీర్స్ సేఫ్టీ ఆఫీసర్లతో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందిఈ సమావేశంలో ఏరియా జి ఏం మాట్లాడుతూ మన కంపెనీ స్లోగన్ అయిన రక్షనే ప్రథమం అందరూ గుర్తుంచుకొని జాగ్రత్తగా వారి వారి విధులను నిర్వహించాలని జీఎం అందరికి సూచించారు.అలాగే రాబోవు వర్షాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి బావిలో నాళాలను శుభ్రపరచుకోవాలని అందరికి సూచించడం జరిగినది. ఇంకా అనేక విషయాలపై చర్చించి తగు జాగ్రత్తలను, సూచనలను జిఎం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం రాజేశ్వర్ రెడ్డి, డీజీఎం లు, మందమర్రి ఏరియా ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట . కార్యక్రమానికి విశేష స్పందన

**అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**దేవరకొండ సిడిపిఓ జె. అనురాధ**





అక్షరవిజేత, దేవరకొండ
అంగన్వాడి కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేస్తూ ఫ్రీ స్కూల్స్ తో పాటు ఇంగ్లీష్ మీడియం బోధన పుస్తకాలను అందజేస్తూ నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని దేవరకొండ ఐసిడిఎస్ సిడిపిఓ జె.అనురాధ తెలిపారు. గురువారం పట్టణంలోని 9వ వార్డు అంగన్వాడి అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా ఇకనుంచి అంగన్వాడీ కేంద్రాల్లో నర్సరీ ఎల్కేజీ యూకేజీ విద్యను అనుభవజ్ఞులైన టీచర్లతో విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. పాఠశాలకు అనుబంధంగా ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో ఇప్పటికే ప్రారంభించబోతున్నట్లు ఆమె తెలిపారు ప్రక్క అంగన్వాడి భవనాలను నిర్మిస్తూ ప్రాథమిక విద్యకు అధిక ప్రాధాన తీస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ జె. అనురాధ, ఐసిడిఎస్ సూపర్వైజర్ పున్న, విజయలక్ష్మి, ఏ డబ్ల్యు టి ,ఏ డబ్ల్యు హెచ్, ఏం. పద్మ ,అంజమ్మ, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.